

**రిపోర్టర్లు కావలెను**

తెలంగాణ, ఏపీ వ్యాప్తంగా 'నీలగిరి వార్త' దినపత్రికలో పనిచేయడానికి రిపోర్టర్లు కావలెను. వివరాలకు 96765 49223 నంబర్‌లో సంప్రదించగలరు.

-ఎడిటర్

APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com




మునీర్ లివ్స్...

2 లో..

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | శనివారం | 31 - 05- 2025 | సంపుటి : 15 | సంచిక : 296 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



## 2.10 లక్షల మంది ఇందిరమ్మ లబ్ధిదారులు

వివరాలు వెల్లడించిన మంత్రి పొంగులేటి

హైదరాబాద్ :

ఇందిరమ్మ ఇళ్లకు ఇప్పటి వరకు 2.10 లక్షల మంది లబ్ధిదారులు ఎంపికైనట్లు- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. వచ్చే నెల 10లోగా మిగతా లబ్ధిదారుల జాబితా సిద్ధమవుతుందన్నారు. పైలట్ ప్రాజెక్టులో 42వేల ఇళ్లు మంజూరు చేయగా.. 24వేలు ప్రారంభమయ్యా యని, సుమారు వంద ఇళ్లు గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. లబ్ధిదారుల జాబితాకు సంబంధించి ప్రతిపక్ష ఎమ్మెల్యేలను 40 శాతం పేర్లు ఇవ్వమన్నాం. మిగతా

మిగతా 2వ పేజీలో..

# బిఆర్ఎస్ హయాంలో రూ. 3.5 లక్షల కోట్ల పెట్టుబడులు



- లక్షల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు
- కాళేశ్వరం ప్రపంచ అద్భుతాల్లో ఒకటి
- తొమ్మిదేళ్ల తెలంగాణ విజయంపై కెటిఆర్ ప్రసంగం

హైదరాబాద్- నీలగిరివార్త :

తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదేండ్లలో 8వేలకు పైగా అనుమతులు, రూ. 3.5లక్షలకోట్ల పెట్టుబడులు వచ్చాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. దీంతో లక్షల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు వచ్చాయని కేటీఆర్ పేర్కొన్నారు. లండన్‌లో జరుగుతున్న బ్రిడ్జ్ ఇండియా వీక్ 2025 సదస్సులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొని ప్రధాన ఉపన్యాసం ఇచ్చారు. సదస్సులో 'స్థిరమైన వృద్ధితో ప్రపంచ ఆర్థిక రంగాన్ని నడిపించడం లో తెలంగాణ ఎందుకు ముఖ్య' అనే అంశంపై కేటీఆర్ ప్రధాన ఉపన్యాసం ఇచ్చారు. ఈ సదస్సులో వివిధ దేశాల రాజకీయ నాయకులు, ప్రభావశీల వ్యక్తులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో 9 ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి కేంద్రంగా సాగిన పాలన, ఆలోచనలు అద్భుత ఆవిష్కరణలుగా మారిన విధానంతో పాటు తెలంగాణ విజయ ప్రస్థానాన్ని కేటీఆర్ తన ప్రధానోపనాస్యంలో వివరించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్‌గా నిలిచిందని

మిగతా 2వ పేజీలో..

# రాజకీయ కక్షతోనే కాళేశ్వర కమిషన్

- కమిషన్ ముందు చర్చించే అంశాలపై కెసిఆర్ చర్చలు
- హరీష్ రావుతో సుదీర్ఘంగా చర్చించిన కెసిఆర్

గజ్వేల్- నీలగిరివార్త :



కేవలం రాజకీయ కక్షతోనే కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం విచారణ కమిషన్ ఏర్పాటు- చేసిందని కేసీఆర్ ఆరోపణలు చేశారు. జూన్ 5న కేసీఆర్, జూన్ 9న హరీష్ రావు కాళేశ్వరం కమిషన్ ఎదుట విచారణలో వినిపించాల్సిన వాదనలు, వివరణలపై చర్చలు జరిపారు. ఎర్రవెల్లి ఫాంహౌస్‌లో కేసీఆర్, హరీష్‌రావు భేటీ ముగిసింది.. సుమారు మూడున్నర గంటల పాటు సమావేశం కొనసాగింది. కాళేశ్వరం కమిషన్ ఏర్పాటైనప్పటి నుంచి ఇప్పటివరకు జరిగిన విచారణపై కేసీఆర్ సమీక్ష నిర్వహించారు. కాళేశ్వరంపై ఎన్‌డీఎస్ఏ ఇచ్చిన రిపోర్టును నిర్మాణ సంస్థను తప్పు పట్టడంపై చర్చించారు. ఎలాంటి పరీక్షలు నిర్వహించకుండా బ్యారేజీపై రిపోర్ట్ ఎలా ఇస్తారన్న ఎల్ అండ్ టీ సంస్థ ప్రశ్నని కమిషన్ ఎదుట ప్రస్తావించాలని నిర్ణయించారు. నిర్మాణ సంస్థ లేఖతో ఎన్‌బీఎస్ఏ నివేదికలో డొల్లతనం బయటపడిందని కేసీఆర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రాజెక్టు శంకుస్థాపన నుంచి నిర్మాణం పూర్తయ్యేవరకు జరిగిన పక్రియనంతా వివరించేందుకు వీలుగా తగినంత సమయం ఇవ్వాలని కమిషన్ కోరనున్నట్లు నిర్ణయించారు. కాగా.. కాళేశ్వరం బ్యారేజీలపై న్యాయ విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎదుట

మిగతా 2వ పేజీలో..



## ఆపరేషన్ కగార్ దుర్మార్గం

- నంబల డెడ్ బాడీని ఇవ్వకపోవడం దారుణం
- బిజెపి ప్రభుత్వంపై మండిపడ్డ కవిత

మంచిర్యాల - నీలగిరివార్త :

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరిట దుశ్చర్యలకు పాల్పడుతుందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. వారితో చర్చలు జరపకుండా మట్టుబెట్టే కార్యక్రమం చేపట్టిందని మండిపడ్డారు. శుక్రవారం మంచిర్యాలలో పర్యటించిన ఆమె మీడియాతో మాట్లాడారు. మావోయిస్టు పార్టీ జనరల్ సెక్రటరీ నంబాల కేశవరావు ఎన్‌కౌంటర్‌లో మృతి చెందితే కనీసం మానవత్వాన్ని చూపించకుండా, మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు ఇవ్వకుండా బీజేపీ సంస్కారాన్ని కోల్పోయిందని విమర్శించారు. కగార్‌ను ఆపాలని పదేపదే కోరినా

మిగతా 2వ పేజీలో..

# నేవీ రంగంలోకి దిగివుంటే పాక్ ముక్కలయ్యేది

- నేవీ మౌనంగా ఉంటూనే శత్రువుకు దడ పుట్టించింది
- ఐఎన్ఎస్ విక్రాంత్‌పై నుంచి పాకిస్థాన్‌కు రాజ్‌నాథ్ వార్నింగ్

న్యూఢిల్లీ :



పాకిస్థాన్‌కు భారత రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాస్ వార్నింగ్ ఇచ్చారు. పాకిస్థాన్‌తో యుద్ధం జరిగినప్పుడు భారత నేవీ కనుక రంగలోకి దిగి ఉంటే.. పాకిస్థాన్ నాలుగు ముక్కలై ఉండేదని అన్నారు. యుద్ధం సమయంలో భారత నేవీ మౌనంగా ఉంటూనే.. శత్రువుల గుండెల్లో దడ పుట్టించిందని అన్నారు. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా నేవీ పాత్రను ఆయన కొనియాడారు. రాజ్‌నాథ్ సింగ్ శుక్రవారం ఐఎన్ఎస్ విక్రాంత్‌ను సందర్శించారు. ఐఎన్ఎస్ విక్రాంత్‌పై నిలబడి పాకిస్థాన్‌కు వార్నింగ్ ఇచ్చారు. కేంద్రమంత్రి రాజ్ నాథ్ సింగ్ మాట్లాడుతూ 1971లో భారత్, పాకిస్థాన్‌ల మధ్య యుద్ధం జరిగినప్పుడు భారత నేవీ కూడా యుద్ధంలో పాల్గొంది. భారత నేవీ దెబ్బకు పాక్ రెండుగా చీలిపోయింది. ఆపరేషన్

మిగతా 2వ పేజీలో..

# కాళేశ్వరంపై మరోమారు కుట్రలు

- ఈటెలతో హరీష్ రావు రహస్య భేటీ
- కమిషన్ ముందు ఒక్కటే సమాధానం చెప్పాలని నిర్ణయం
- కెసిఆర్ ఆదేశాలతోనే ఈటెలతో హరీష్ భేటీ
- ట్రంప్ ఒత్తిడితో పాక్‌తో యుద్ధం విరమించడం దారుణం
- పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఘాటు విమర్శలు

హైదరాబాద్- నీలగిరివార్త :



కాళేశ్వరం కమిషన్ విషయంలో అంత ఒకటే సమాధానం చెప్పాలని హరీష్ రావు, ఈటెల రాజేందర్ అవగాహనకు వచ్చారని పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు షామిర్ పేటలో రహస్యంగా కలిశారని అన్నారు. గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు ఒక ఫామ్ హౌస్ లో సీక్రెట్‌గా కలిశారని ఆరోపించారు. కేసీఆర్ చెప్పారు కాబట్టే హరీష్, ఈటల కలిశారన్నారు. కాళేశ్వరం కమిషన్ విషయంలో అంత ఒకటే సమాధానం చెప్పాలని మాట్లాడు కున్నారన్నారు. ఈ అంశంపై ఈటల రాజేందర్ సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే అని వందసార్లు చెప్పామన్నారు. కవిత బీజేపీ మీద సర్జికల్ సర్జికల్ స్ట్రయిక్ చేస్తోందని.. దానిపై బీజేపీ సమాధానం చెప్పాలన్నారు. భాజపా, భారాస సయోధ్య గురించి కవిత ఇప్పుడు బయటపెడుతున్నారు. బండి సంజయ్‌ను భాజపా అధ్యక్ష పదవి నుంచి అన్యాయంగా తొలగించలేదా? భారాసతో దోస్తీకి అడ్డుగా ఉన్నందుకే సంజయ్‌ను తొలగించింది వాస్తవం కాదా? భాజపా నేతల ప్యాకేజీల గురించి రాజాసింగే చెబుతున్నారు. రాజాసింగ్ మాటలకు ఆ పార్టీ పెద్దలు సమాధానం చెప్పాలి. షామీర్‌పేటలోని ఓ ఫామ్‌హౌస్‌లో ఈటల రాజేందర్, హరీశ్‌రావును కలిశారు. ఇద్దరూ కలిసి

మిగతా 2వ పేజీలో..

# సంపద సృష్టిలో పారిశ్రామికవేత్తలే కీలకం

- ఎఇలో పెట్టుబడులకు వారు ముందుకు రావాలి
- పివి దార్శనికతతోనే ఆర్థిక సంస్కరణల ఫలాలు
- ఇంటర్‌నెట్‌తో మొదలు అనేక విప్లవాలు రాక
- అమరావతిలో తొలి క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటు
- సిఐఐ సదస్సులో సిఎం చంద్రబాబు కీలక ఉపన్యాసం






న్యూఢిల్లీ :

సంపద సృష్టి జరగకపోతే సంక్షేమ కార్యక్రమాలు చేపట్టలేమని.. సంపద సృష్టి పారిశ్రామికవేత్తల ద్వారానే సాధ్యమవుతుందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. సంపద సృష్టిలో ఏపీకి పారిశ్రామిక వేత్తలు సహకరించాలని కోరారు. పీవీ నరసింహారావు ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలు దేశగతిని మార్చేశాయన్నారు. 1990లో ఇంటర్‌నెట్ విప్లవం వచ్చిందని, దాన్ని ముందుగా అందుకున్న వాళ్లలో తానూ ఒకడినని పేర్కొన్నారు. ప్రస్తుతం భారత్‌కు జనాభా అనుకూలత ఉందన్న చంద్రబాబు.. డెమోగ్రాఫిక్ డివిడెండ్‌ను భారత్ సరిగ్గా ఉపయోగించుకోవాలన్నారు. దిల్లీలో జరిగిన సీఐఐ వార్షిక సమ్మేళనంలో ఆయన పాల్గొని ప్రభుత్వ విధానాలు, ఏపీలో అభివృద్ధి, పెట్టబడుల అవకాశాలను వివరించారు. గతంలో ఉమ్మడి ఏపీ సీఎంగా ఉన్నప్పుడు వరుసగా 7-8 ఏళ్లు సీఐఐ సదస్సులు నిర్వహించాం. మొదటి నుంచి పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ వచ్చానని చంద్రబాబు వివరించారు. ప్రస్తుతం ఏఐ, క్వాంటం కంప్యూటింగ్, డ్రోన్లు కీలక పాత్ర పోషిస్తున్నాయి. సీసీ కెమెరాలు, సెన్సార్లు, ఐఓటీలు.. ఇలా చాలా

మిగతా 2వ పేజీలో..

# సైన్యం సాహసాన్ని తక్కువ చేస్తారా

- ఆపరేషన్ సిందూర్‌పై విమర్శలా
- పివోకెను పాక్ అప్పగించింది కాంగ్రెస్ కాదా
- రేవంతక రాహుల్ విమర్శలు దేనికి సూచన
- పాక్‌కు మద్దుతగా మాట్లాడడం దుర్మార్గం
- కవిత వ్యవహారంతో బిజెపికి సంబంధం లేదు
- మీడియా సమావేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

న్యూఢిల్లీ :



భారత సైన్యం విజయాన్ని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తక్కువ చేసి మాట్లాడటం దుర్మార్గమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. సైన్యం విజయాన్ని దేశమంతా పండుగ చేసుకుంటుంటే రేవంత్ రెడ్డికి అది భాజపా కార్యక్రమంగా కనిపిస్తుందా అని మండిపడ్డారు. మన ఎంపీలు పార్టీలను పక్కన పెట్టి ప్రపంచమంతా తిరుగుతున్నారు. 'ఆపరేషన్ సిందూర్' ఎందుకు చేయాల్సి వచ్చిందో ప్రపంచానికి చెబుతున్నారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..అసలు పీవోకేను పాకిస్థాన్‌కు ఎవరు ఇచ్చారు?. కాంగ్రెస్ కారణంగానే పీవోకే అంశం రావణ కాష్టంగా రగులుతూనే ఉంది. ఉగ్రవాదులు దాడి చేస్తే గత కాంగ్రెస్ ప్రభుత్వాల్లాగా సంతాపాలతో సరిపుచ్చుకోలేదు. పాక్ భూభాగంలోకి వెళ్లి మరీ సర్జికల్ స్ట్రయిక్ చేసింది మోదీ సర్కారు. పహల్గాం దాడి తర్వాత పాకిస్థాన్‌కు ఎలా నరకం చూపించామో ప్రపంచం చూసిందని కిషన్‌రెడ్డి అన్నారు. సైన్యం విజయాన్ని రేవంత్ రెడ్డి తక్కువ చేసి మాట్లాడటం దుర్మార్గం అన్నారు.. రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'మన పాకిస్థాన్' అని అన్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి మనస్సులో ఏముందో అదే బయటకు వచ్చిందని ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీకి ఈ జన్మలో ప్రధాని అయ్యే అవకాశం లేదని పేర్కొన్నారు. అసలు పివొకెను పాకిస్థాన్‌కు ఎవరు ఇచ్చారు

మిగతా 2వ పేజీలో..



## కాశ్మీర్ సమస్యను రగిల్చిందే కాంగ్రెస్

- 75 ఏళ్లయినా రావణకాష్టంలా రగులుతోంది
- ఆనాడే ఇందిర పివోకేను ఎందుకు స్వాధీనం చేసుకోలే
- రేవంత్ వ్యాఖ్యలు దారుణమన్న ఎంపి ఈటెల రాజేందర్

2 లో..

## ఉగ్రవాదులు మరణిస్తే సంతాపమా?

- కొలంబియా తీరుపై శశిథరూర్ అసహనం
- పాక్ ప్రాయోజిత ఉగ్రవాదాన్ని ఎండగట్టిన థరూర్ బృందం



ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌లో ప్రాణాలు కోల్పోయిన వారికి కొలంబియా ప్రభుత్వం సంతాపం తెలపడంపై కాంగ్రెస్ నాయకుడు శశిథరూర్ అసహనం వ్యక్తం చేశారు.

2 లో..

## కవిత పంచాయితీలో బిజెపిని ఎందుకు లాగుతారు

- కాంగ్రెస్, టిడిపితో పొత్తు పెట్టుకున్నచరిత్ర వారిది
- దమ్ముంటే కవిత మీడియా ముందు నిజాలు వెళ్లగక్కాలి
- మీడియా సమావేశంలో బిజెపి ఎంపి రఘునందన్ రావు



# మునీర్ లివ్స్...












సాధారణ మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన మునీర్ విద్యార్థి దశ నుండి ఆరుపదుల వయసులో అనారోగ్యంతో మృతి చెందే వరకు అయిన జీవితంలో చోటుచేసుకున్న ప్రతి ఘటంలో అయిన ప్రతిఘటన కనిపిస్తుంది. తన పదిహేనేళ్ల వయసులో మందమర్రి కేకే 5 గనిలో జరిగిన గని ప్రమాదంలో గాయపడ్డ కార్మికులను బెల్లంపల్లి సింగరేణి ఏరియా ఆసుపత్రికి బొగ్గు టిప్పర్ లారీలో మునీర్ సహా తన ఇతర మిత్రులు కార్మికులుతో కలిసి తరలించి మునీర్ మొదటిసారి రక్తదానం చేసి కార్మికులు వారి కుటుంబ సభ్యులు, అధికారులు, వైద్యుల మనసును గెలుచుకున్నారు. ఆ సమయంలో మునీర్ తండ్రి గౌస్ పదిహేను ఏళ్ల వయసులో కుమారుడు రక్తదానం చేయడం పట్ల కోపానికి లోనైనా ప్రాణాపాయ అత్యవసర పరిస్థితుల్లో చిన్న వయసులో మానవత్వం చాటుకున్న మునీర్ పట్ల ఎంతగానో గర్వపడటం అనంతరం సింగరేణిలో గాయపడ్డ కార్మికులకు, గర్భిణీలకు రక్తదాన కార్యక్రమాలకు అంకురార్పణ జరగడంలో మునీర్ కీలక పాత్ర పోషించారు. తన అవసరాలకు ఎవరిపై ఆధారపడకుండా పెరుగుతున్న నేపథ్యంలో చిరు వ్యాపారాలు చేస్తూ వచ్చిన సంపాదనలో సమాజంలో నిరుపేదల కోసం ఖర్చు చేయడం స్నేహితులతో కలిసి వ్యాయామం, బాక్సింగ్, బెల్లంపల్లి ప్రాంతాల్లో కుస్తీలో పాల్గొనడం జరిగింది. కార్మిక వాడల్లో గుడ్డి దీపం వెలుగులో వెన్నెల రాత్రుల్లో రాత్రి బడుల్లో అక్షరాల దిద్దుబాటుకు బీజం వేసి కమ్యూనిస్టు అనుబంధ విద్యార్థి సంఘంలో కీలకంగా వ్యవహరిస్తూ మండలంలో విద్యార్థుల సమస్యల పై నిరసనలు, నిర్విరామంగా దీక్షలు చేస్తూ కోల్ బెల్ట్ ఎడ్యుకేషన్ సిస్టమ్ లో కీలక మార్పులకు నాంది పలికారు. కార్మిక వాడల్లో కనీస వసతులైనా రోడ్లు, క్వార్టర్స్ నిర్మాణం, త్రాగునీరు, కార్మిక ఇతరులకు నివాసాలు వంటి %జూ%సదుపాయాల కోసం అపార మేధావి వి.టి. అబ్రహంతో కలిసి పోరు చేసి ప్రజలచే ఎక్కడికక్కడ గుడిసెలు వేయించి సింగరేణితో కొట్లాడి అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.

**ఫ్యూడలిజం, గుండాజం పై యుద్ధం..**

కత్తుల బోను లాంటి కలరి ప్రాంతంలో మాన ప్రాణాలకు రక్షణ లేకుండా పోయి భయం గుప్పెట్లో దినదినం గండంగా బతుకుతున్న కార్మిక ప్రాంత ప్రజలకు బరోసా కల్పించే దిశలో తిరుగుబాటు బాహుటను ఎగరవేశారు మునీర్. భూస్వామ్య వ్యవస్థలో కాళ్లకు చెప్పులు వేసుకున్న తల ఎత్తి నడిచిన కోరడ జులిపించి చిత్రహింసలకు గురి చేయడం మహిళలను చేరిచి నీటి బావిలో శవాలుగా మార్చడం అడ్డు చెప్పిన వారు హత్యలకు గురికావడం ఆనవాయితీగా నాడు నెలకొంది. సింగరేణిలో ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం గ్రామాల నుండి వలస వచ్చిన నిరుపేదల నుండి జిఎం కార్యాలయం వేదికగా భూస్వాములు వారి అనుచరులు బహిరంగ లంచాల రూపంలో దోచుకోవడం జరిగేది. కొలువులో చేరిన కార్మికులు ఒళ్లు నొప్పుల ఉపశమనం కోసం బట్టల వద్ద కల్లు తాగుతున్న క్రమంలో మొదలు సి.ఎస్.పీ కంట వద్ద లారీల్లో బొగ్గు లోడ్ చేసే కార్మికుల పై జులుం, దాడులు చేసి గుండాలు దోచుకోవడం కార్మిక ప్రాంత ప్రజలకు ఓ పరాకాష్టగా మారింది. వీటి అబ్రహం నేతృత్వంలో గ్రామాల్లో రైతు కూలీలకు భూములు పంపిణీ నుండి మొదలు గుండాల దాడులకు ప్రతిదాడులు చేస్తూ ప్రజలకు బరోసా కల్పించి చైతన్య పరిచారు. భూస్వాములకు కంట్లో నలుసుల మారిన అబ్రహం, మునీర్ లపై సి.ఎస్.పి వద్ద గుండాలు చేసిన దాడికి నిరసనగా మరసటి రోజు గని కార్మికులు, చంటి పిల్లలతో మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో కేకే5 నుండి నాగపూర్ హైదరాబాద్ జాతీయ రహదారి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ క్రమంలో భూస్వామికి చెందిన సినిమా థియేటర్ అగ్నికి ఆహుతి కావడం అటుపిమ్మట మరో మద్యం దుకాణం ధ్వంసం కావడం అక్కడ జరిగిన పోలీస్ కలుపులో సుమారు ఐదుగురు మరణించడం 18మంది గాయపడం జరిగింది అంటే అర్థం చేసుకోవచ్చు అబ్రహం మునీర్ లు ప్రజల హృదయాలను ఎంతగా గెలుచుకున్నారో ఎంతగా ప్రభావితం చేశారో. కొద్దికాలం తర్వాత జరిగిన భూస్వామి హత్యతో మునీర్ ఖైదు చేయబడటం శిక్ష కాలంలో ఖైదీల హక్కుల కోసం వరంగల్ కేంద్ర కారాగార చరిత్రలో మొదటి సారి నిరాహారదీక్ష చేయడం చిత్రహింసలకు గురి కావడం అనంతరం హై కోర్టులో కేసు కొట్టివేయడం జరిగింది.

**అక్షరాలకు అద్దం మునీర్...**

జైలు నుండి విడుదలైనా మునీర్ జర్నలిస్టుగా తన ప్రయాణం మొదలు పెట్టి తన కలం నుండి జాలువారిన ప్రతి అక్షరం నల్ల నేలకు అంకితం చేశారు. తీవ్రమైన నిర్బంధాల నడుమ రాజ్యహింసలకు వ్యతిరేకంగా నిలబడి తలబడి అక్రమ అరెస్టులు, లాకప్ డెత్ లు, బూటకపు ఎన్కౌంటర్ లు, ఊర్లకు ఊర్లనే బొందల గడ్డగా మార్చే ఓపెన్ కాస్ట్ లు, రాజకీయ నేతల మోసపూరితమైన ఎత్తుగడలతో సహా మావోయిస్టులను సైతం ప్రశ్నిస్తూ సామాన్య భాషలో కథనాలు అందించారు. బొగ్గు భాయ్ మీద అధికారుల ఆగడాలను ఎండగడుతూ బండ కింద బతుకులకు బరోసా ఇస్తూ రాకాసి బొగ్గు గనులో కార్మికుల శ్రమను డైలీ సీరియల్ గా వెండితెర పై రావడంలో మునీర్ కాంట్రిబ్యూషన్ ఎంతో ఉంది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం కోల్ బెల్ట్ మందమర్రిలో 2013లో పురుడు పోసుకున్న రివల్యూషన్ సేవా స్వచ్ఛంద సంస్థకు నామకరణం చేసింది మునీర్. మునీర్ ను ఎంతగానో ప్రభావితం చేసిన భగత్ సింగ్ పేరుతో కాలనీ ఏర్పాటు చేయడం, సేవ కార్యక్రమాలను నిర్వహించి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందటం ఆదర్శమూర్తి మునీర్ నమ్మిన అక్షరాల అడుగుజాడలలో నడవడం మా రివల్యూషన్ యువజన స్వచ్ఛంద సంస్థ ఆయనకు ఇచ్చే నివాళి. నల్ల నేల చరిత్రలో ఎప్పటికీ ఎవ్వరికి సొంతం కానీ మునీర్ స్థానం మునీర్ కు మాత్రమే సొంతం మానవత్వం ఉన్న మనుషుల హృదయంలో ఆది సజీవం అందుకే మునీర్ లివ్స్..

**జర్నలిస్ట్**
**అనిల్ భగత్**
**రెవల్యూషన్ యూత్**

# ఉగ్రవాదులు మరణిస్తే సంతాపమా?

- కొలంబియా తీరుపై శశిథరూర్ అసహనం
- పాక్ ప్రాయోజిత ఉగ్రవాదాన్ని ఎండగట్టిన థరూర్ బృందం

**న్యూఢిల్లీ :** ఉగ్రవాద దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన భారత పౌరుల పట్ల కనీస సానుభూతి వ్యక్తం చేయకపోగా.. భారత్ దాడుల తర్వాత పాక్‌లో చనిపోయి నవారికి మాత్రమే సంతాపం తెలిపిన కొలంబియా ప్రభుత్వ వైఖరి తీవ్రంగా నిరాశపరిచిందని భారత ప్రతినిధి శశిథరూర్ వ్యాఖ్యానించారు. ఆపరేషన్ సిందూర్‌కు దారితీసిన పరిస్థితులు, భారత్ తీసుకున్న చర్యలను కొలంబియా అధికారులకు వివరించేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు శశిథరూర్ స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌లో ప్రాణాలు కోల్పోయిన వారికి కొలంబియా ప్రభుత్వం సంతాపం తెలపడంపై కాంగ్రెస్ నాయకుడు శశిథరూర్ అసహనం వ్యక్తం చేశారు. ఉగ్రవాదంపై పాకిస్థాన్ అనుసరిస్తున్న విధానాన్ని ఎండగట్టేందుకు భారత పార్లమెంటరీ అఖిలపక్ష ప్రతినిధి బృందాలు పలు దేశాల్లో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. అందులో శశిథరూర్ నాయకత్వంలోని బృందం ప్రస్తుతం కొలంబియాకు వెళ్లింది. ఈక్రమంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సిందూర్‌కు దారితీసిన పరిస్థితులను గురించి కొలంబియా అధికారులతో వివరంగా మాట్లాడేందుకు సిద్ధంగా ఉన్నాం. ఈ దేశం కూడా అనేక ఉగ్రదాడులను చూసింది. దాదాపు నాలుగు దశాబ్దాలుగా భారత్ అనేక దాడులను భరించింది. పాకిస్థాన్ తన సైనిక పరికరాలను వారి రక్షణ కోసం కాకుండా.. పక్క దేశాలపై దాడి కోసం వినియోగిస్తోంది. ఉగ్రదాడికి వ్యతిరేకంగా మాత్రమే మా విధానాలు ఉంటాయని థరూర్ పేర్కొన్నారు.

# కవిత పంచాయితీలో బిజెపిని ఎందుకు లాగుతారు

**మీడియా సమావేశంలో బిజెపి ఎంపి రఘునందన్ రావు**

**హైదరాబాద్- నీలగిరివార్త :** కవిత తన పంచాయితీ విషయాన్ని తండ్రి, అన్న కెటిఆర్÷–లతో తేల్చుకోవాలని, మధ్యలో బిజెపిని ఎందుకు లాగుతోందని ఆ పార్టీ ఎంపీ రఘునందన్‌రావు అన్నారు. బిఆర్ఎస్ వస్తామన్నా కలుపుకోవడానికి సిద్దంగా బిజెపి లేదని స్పష్టం చేశారు. ఈముందని మిమ్ములను చేర్చుకుంటామని అన్నారు. బిజెపి తెలంగాణలో అధికారంలోకి వస్తుందని, కార్యకర్తలు కూడా అందుకు సిద్దంగా ఉన్నారని అన్నారు. అలాగే భాజపా ఎదుగుదలను ఆపాలని కుట్రలు పన్నుతున్నారని ఆ పార్టీ ఎంపీ రఘునందన్‌రావు ఆరోపించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా భారాస ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలపైనా ఆయన స్పందించారు. చిట్‌చాట్‌లు ఎందుకు?.. ధైర్యముంటే ప్రెస్‌మీట్‌లు పెట్టండి. తప్పుడు వార్తలు రాయిస్తున్నారని చెప్పడం ఎందుకు? భారాసతో మా పార్టీ అధిష్ఠానం ఎప్పుడూ మాట్లాడలేదు. లేనిపోని పంచాయితీలు ఎందుకు?.. కుండబద్దలు కొట్టినట్లు– చెప్పండి. చిట్‌చాట్‌ల పేరుతో మా పార్టీని వివాదంలోకి లాగొద్దని కవితకు విజ్ఞప్తి చేస్తున్నా. మీ సొంత పంచాయితీలు మీరే తేల్చుకోండి.. మమ్మల్ని లాగొద్దు. తెరాస గతంలో అనేక పార్టీలతో పొత్తు పెట్టుకుంది. 2004లో కాంగ్రెస్‌తో తెరాస పొత్తు పెట్టుకుంది. 2009లో మహా కూటమి పేరుతో పలు పార్టీలతో పొత్తు పెట్టుకుంది. 2014లో పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేస్తామన్నది ఎవరు? భారాసతో భాజపా ఎప్పుడైనా పొత్తు పెట్టుకుందా? రాష్ట్రంలో భాజపా బలం పుంజుకుంటోంది.. కాంగ్రెస్ పార్టీ ప్రజల విశ్వాసాన్ని కోల్పోతోంది. పార్లమెంటు ఎన్నికల్లో భారాస ఒక్క సీటూ గెలవలేదు. ఆ పార్టీ చెల్లని రూపాయిగా మారిందని ప్రజలు భావిస్తున్నారని అన్నారు.

# సైన్యం సాహసాన్ని తక్కువ చేస్తారా

మొదటి పేజీ తరువాయి

అని ప్రశ్నించారు. కాంగ్రెస్ వల్లే పివోకె అంశం ఇంకా రావణ కాష్టంగా రగులుతూనే ఉందని అన్నారు. ఉగ్రవాదులు దాడి చేస్తే.. గత కాంగ్రెస్ ప్రభుత్వాల్లా సంతాపాలతో సరిపుచ్చుకోలేదని కిషన్‌రెడ్డి తెలిపారు. ఆపరేషన్ సిందూర్, కాల్పుల విరమణపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకోవాలని యావత్ దేశ ప్రజలు కోరుకున్నారు.. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఆపరేషన్ సిందూర్ చేపట్టి ఉగ్రవాదులకు ప్రధాని మోడీ తగిన బుద్ధి చెప్పారని అన్నారు. ఆపరేషన్ సిందూర్ దెబ్బకు పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలు ధ్వంసం అయ్యాయన్నారు. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన వివరాలను భారత సైన్యం స్పష్టంగా వివరించిందని.. ఇది ఎవరికీ తెలియకుండా జరిగింది కాదని పేర్కొన్నారు. భారత్ తమపై దాడులు చేసిందని పాక్ ప్రధాని కూడా ప్రపంచ దేశాల ముందుకు ఒప్పుకున్నారని.. కానీ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, రాబర్ట్ వాద్రా ఈ విషయంలో వితండవాదం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. రాహుల్, రాబర్ట్ వాద్రా, రేవంత్‌రెడ్డి.. ముగ్గురూ దేశ సైనికశక్తిని తక్కువ చేసి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత సైన్యం విజయాన్ని సీఎం రేవంత్ రెడ్డి తక్కువ చేసి మాట్లాడటం దుర్మార్గమని అన్నారు. ఏం సాధించారని తిరంగా ర్యాలీలు చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నిస్తున్నారు.. సైన్యం విజయాన్ని తిరంగా ర్యాలీ పేరుతో దేశమంతా పండుగ చేసుకుంటుంటే రేవంత్ రెడ్డికి అది బీజేపీ కార్యక్రమంగా కనిపిస్తుందా అని ప్రశ్నించారు.

# సంపద సృష్టిలో పారిశ్రామికవేత్తలే కీలకం

మొదటి పేజీ తరువాయి

టెక్నాలజీ వచ్చింది. ఇప్పుడు సమాజానికి కావాల్సింది పారిశ్రామికవేత్తలే. నేను నాలుగోసారి ముఖ్యమంత్రిగా ఉన్నా.. చాలా మంది నాయకులను చూశాను. సరైన సమయంలో సరైన నాయకుడిగా మోదీ ప్రధానిగా ఉన్నారు. మోదీ నాయకత్వం.. దేశానికి ఓ ప్రధాన బలం అన్నారు. అమరావతిలో దేశంలోనే మొట్టమొదటి క్వాంటం వ్యాలీని ఏర్పాటు చేస్తున్నాం. గతంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అన్నాను.. ఇప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అంటున్నాను. విశాఖలో టీసీఎస్ మొదలవుతోంది.. ఆర్సెల్లార్ మిట్టల్ పరిశ్రమ ప్రారంభం కాబోతోంది. విశాఖకు గూగుల్ రాబోతోంది. ఏపీలో గ్రీన్ ఎనర్జీకి మంచి అవకాశాలు ఉన్నాయని వివరించారు. సోలార్, విండ్, పంప్డ్ ఎనర్జీ.. అన్నింటిలోనూ ఏపీ ముందు వరుసలో ఉంది. గ్రీన్ ఎనర్జీ కోసం ఎన్నో కంపెనీలు చాలా ఆసక్తిగా ఉన్నాయి. ఏడాదిలో రూ.5లక్షల కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలు అందుకున్నాం. ఈ ప్రాజెక్టుల ద్వారా నాలుగున్నర లక్షల ఉద్యోగాలు వస్తాయి. మైనింగ్, టూరిజంలోనూ ఏపీలో మంచి అవకాశాలు ఉన్నాయని బాబు అన్నారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటవుతోంది. 175 నియోజకవర్గాల్లో 175 పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేస్తాం. ప్రతి ఇంటి నుంచి ఓ పారిశ్రామికవేత్త రావాలన్నదే నా లక్ష్యం అన్నారు. దావోస్‌లో ఏటా పారిశ్రామికవేత్తల సదస్సు జరుగు తుందని, అక్కడికి వెళ్లొద్దని కొందరు తనకు సూచించారని చంద్రబాబు తెలిపారు. అక్కడ ప్రముఖులతో సంబంధాల దృష్ట్యా పేదలు ఓట్లు వేయరని చెప్పారని గుర్తు చేశారు.

# కాళేశ్వరంపై మరోమారు కుట్రలు

మొదటి పేజీ తరువాయి

కేసీఆర్‌కు ఫోన్ చేసి మాట్లాడారు. ఈటల రాజేందర్.. మోదీ పార్టీలో ఉన్నారా?కేసీఆర్ పార్టీలో ఉన్నారా? కాళేశ్వరం స్కామ్ నుంచి బయటపడేందుకు ఈటల.. కేసీఆర్‌తో చేతులు కలుపు తున్నారని మహేశ్‌కుమార్‌గౌడ్ ఆరోపించారు. కాళేశ్వరం కమిషన్ కేసీఆర్ కు ఏటీఎంలా మారిందని ఆనాడు జేపీ నడ్డా ఆరోపించారు. ఆ ఆరోపణలను ఈటల నిజం చేస్తారా? లేక కేసీఆర్ తో ఉన్న పాత దోస్తీతో అబద్ధాలు చెప్తారా? ఈటల బీజేపీ మనిషా.. ఎవరి మనిషో విచారణ రోజు బయటపడుతుందన్నారు. కాళేశ్వరం కమిషన్ ముందు ఈటల వాస్తవాలు చెప్పాలి. దొంగలుదొంగలు ఊర్లు పంచుకున్నట్లు చేశారని మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు.భారత్– పాక్ అంశపై స్పందించారు. పాక్‌పై యుద్ధం సరిగా చేయక ట్రంప్‌కు భయపడి.. విరమించుకున్నారని ఆరోపించారు. ట్రంప్ తలదూర్చేందుకు ఎందుకు అవకాశం ఇచ్చారో సమాధానం చెప్పాలన్నారు. యుద్ధంలో సాధించింది ఏంటి? కోల్పోయింది ఏంటి? చెప్పే బాధ్యత కేంద్రం మీద లేదా? అని ప్రశ్నించారు. సమాధానం చెప్పాల్సింది పోయి రాహుల్ గాంధీని విమర్శిస్తున్నారని.. ఇందిరమ్మ గొప్పతనం పార్లమెంట్ రికార్డ్స్ చూసి కిషన్ రెడ్డి మాట్లాడాలని కాంగ్రెస్ చీఫ్ మహేష్‌గౌడ్ అన్నారు. ఇందిరమ్మ అసలు సిసలైన ఉక్కుమనిషి అని కొనియాడారని... సర్జికల్ స్ట్రయిక్ సీక్రెట్ దాన్ని కూడా బీజేపీ నాయకులు రాజకీయాల కోసం బయటకి చెప్తున్నారన్నారు. సర్జికల్ స్ట్రయిక్స్ చేసి గొప్పలు చెప్పుకొంటున్నారు.. అప్పట్లో ఇందిరా గాంధీ వందల కొద్దీ సర్జికల్ స్ట్రయిక్స్ చేసినా ఏనాడూ చెప్పుకోలేదని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు.. ఇందిరాగాంధీ గొప్పతనాన్ని ఆనాడు వాజ్‌పేయీ కూడా గుర్తించి.. అపర కాళీ అని మెచ్చుకున్నారని గుర్తు చేశారు. అసలు ఇందిరాగాంధీకి.. మోదీకి పోలిక ఏంటని ప్రశ్నించారు. భారత్–పాక్ యుద్ధం ఎందుకు ఆపారో చెప్పాలని డిమాండ్ చేశారు యుద్ధానికి తాము సంపూర్ణ మద్దతిచ్చామని చెప్పారు. యుద్ధం వాస్తవాలేంటో ప్రజలకు చెప్పాల్సిన అవసరం కేంద్రంపైన ఉందన్నారు. రాహుల్ పై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు.

# కాశ్మీర్ సమస్యను రగిల్చిందే కాంగ్రెస్

- 75 ఏళ్లయినా రావణకాష్టంలా రగులుతోంది
- ఆనాడే పివోకేను ఎందుకు స్వాధీనం చేసుకోలే
- రేవంత్ వ్యాఖ్యలు దారుణమన్న ఎంపి ఈటెల

**హైదరాబద్ :** స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అయిన ఇంకా కశ్మీర్ సమస్య అలాగే ఉంది అంటే దానికి కారణం కాంగ్రెస్ పార్టీ కాదా అని ఎంపి ఈటెల రాజేందర్ ప్రశ్నించారు. కశ్మీర్ కి స్వతంత్రపతిపత్తి ఇచ్చి వివాదానికి ఆజ్యం పోసింది కాంగ్రెస్ పార్టీ కాదా అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తీవ్రంగా స్పందించారు. ఆనాడు ఇందిర గాంధీ పాక్ ఆక్రమిత కశ్మీర్ ను స్వాధీనం చేసుకొని ఉంటే ఈనాడు భారత్ దేశానికి ఈ పరిస్థితి వచ్చి ఉండేదా అని నిలదీశారు. 370 ఆర్టికల్ ను రద్దుచేసి కశ్మీర్‌ని భారత దేశంలో అంతర్భాగం చేసిన ధీరుడు నరేంద్ర మోడీ అని.. మోడీ మీద విమర్శలు చేయడం సూర్యుని మీద ఉమ్మివేయడమనని తెలిపారు. ప్రపంచంలోనే నరేంద్ర మోడీ పెద్దన్న పాత్ర ను పోషిస్తున్నారని.. రష్యా ఉక్రెయిన్ యుద్ధం కూడా ఆగాలని కోరుకున్న వ్యక్తి మోడీ అని కొనియాడారు. సమస్య పరిష్కరించడం ముఖ్యమని.. దేశ భద్రత పట్ల కాంగ్రెస్ పార్టీ, ఆ పార్టీ నాయకులు మాట్లాడడం దయ్యాలు వేదాలు వల్లించినట్లే ఉందని దుయ్యబట్టారు. ప్రాసకోసం, రాజకీయంకోసం మీరు మాట్లాడుతున్న మాటలు సైనికుల ఆత్మస్థయిర్యాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. జైహింద్ పేరుతో సైనికుల కోసమని ర్యాలీ పెట్టి రాహుల్ గాంధీని ప్రధాని చేద్దాం అంటారు.. ఏం మాట్లాడుతున్నారో సోయి ఉండే మాట్లాడుతున్నారా అని మండిపడ్డారు. ఢిల్లీలో వెళ్లి మోడీని పొగుడుతారు.. గల్లీలో వచ్చి తిడతారని విమర్శించారు.. కేంద్ర ప్రభుత్వ చేస్తున్న పనులపై మీ మంత్రులు కొనియాడతారు.. మీరేమో తిడతారు.. ఇదేనా మీ నైజం? అని తీవ్రంగా మండిపడ్డారు. మల్కాజ్గిరి ప్రజలు అప్పట్లో గుండెల్లో పెట్టుకొని గెలిపించారని అంటున్నారు. అందుకేనా వారికి గుండె కోతను మిగుల్చుతున్నారు? అని ఎద్దేవ చేశారు. అందుకేనా హైడ్రాను తీసుకువచ్చి మల్కాజ్గిరి నియోజకవర్గంలో ఉన్న ప్రజల ఉసురు పోసుకుంటున్నారని, గుండెల్లో పెట్టుకుని.. అభిమానించినందుకేనా ఆత్మహత్యలు చేసుకొనేలా చేస్తున్నారని నిలదీశారు. రక్తాన్ని చెమటగా మలచి గెలిపిస్తే వారి రక్తాన్నే కళ్ళు చూస్తున్నారన్నారు. ప్రజల కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారని.. మీకు ఓట్లు వేసి గెలిపించినందుకా? ప్రజల కన్నీళ్లు చూసి సంతోషపడుతున్నారన్నారు.

# బిఆర్ఎస్ హయాంలో రూ. 3.5 లక్షల కోట్ల పెట్టుబడులు

మొదటి పేజీ తరువాయి

కేటీఆర్ తెలిపారు. హైదరాబాద్‌లో టాప్ 5 మల్టీనేషనల్ కంపెనీల అతిపెద్ద క్యాంపస్‌లు నెలకొల్పాయి. టీఎస్ ఐపాస్‌తో సెల్ఫ్ సర్టిఫికేషన్ విధానం ప్రవేశపెట్టాం. కేసీఆర్ తీసుకొచ్చిన టీ–ఎస్ ఐపాస్‌తో పెట్టు–బడులను భారీగా ఆకర్షించింది. దేశంలోని ఏ రాష్ట్రం లోనూ ఇలాంటి విప్లవాత్మక విధానం లేదు. పదేండ్లలో 8 వేలకు పైగా అనుమతులు, రూ. 3.5 లక్షల కోట్ల పెట్టు–బడులు వచ్చాయి. తెలంగాణకు ఐటీ– కంపెనీలు తీసుకువచ్చి 10 లక్షల మంది స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాము. మినిమమ్ గవర్నమెంట్.. మ్యాగ్జిమమ్ గవర్నెన్స్ మా విధానం. తెలంగాణలో పెట్టు–బడులు పెట్టండి. తెలంగాణలో ప్రతి ఇంటికి సురక్షిత మంచినీరు అందించామని కేటీఆర్ గుర్తు చేశారు.దృఢ నాయకత్వం, ప్రజల జీవితాలను మర్చాలన్న చిత్తశుద్ధి ఉంటే అద్భుతమైన ప్రగతి సాధ్యమని తెలంగాణ రాష్ట్రం నిరూపించిందని అన్నారు. తొమ్మిదేళ్ల భారాస పాలనలో తెలంగాణ సాధించిన విజయాలు దేశానికే కాదు ప్రపంచానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. సంపద సృష్టించడంతో పాటు– సమాజంలోని అట్టడుగు వర్గాలకు సమానంగా పంచడమే తమ హయాంలో తెలంగాణను దేశంలోనే ప్రత్యేకంగా నిలిపిందని వివరించారు. భారాస హయాంలో అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో విప్లవాత్మక పంథాను అనుసరించి వివిధ రంగాల్లో తీసుకొచ్చిన మార్పులు, విధానాలపై తన అనుభవాలు, ఆలోచనలను పంచుకున్నారు. కేసీఆర్ నాయకత్వంలోని భారాస ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి మధ్య అద్భుత సమతుల్యత సాధించిందన్నారు. తమ హయాంలో పాలనను ప్రజలకు చేరువ చేయడంతో పాటు– ప్రభుత్వ జోక్యాన్ని తగ్గించి వ్యక్తుల కంటే విధానాలకే ప్రాధాన్యత ఇచ్చామన్నారు. విప్లవాత్మక మార్పులను ఆహ్వానించడంతో పాటు– నిర్ణయాధికారాన్ని వికేంద్రీకరించడమే తెలంగాణను మిగతా రాష్ట్రాల కంటే ప్రత్యేకంగా మార్చిందని తెలిపారు. ఇంజనీరింగ్ అద్భుతంగా చెప్పుకొనే చైనాలోని త్రీ గోర్జెస్ డ్యామ్‌కు సరిసమానమైన ప్రాజెక్టు తెలంగాణలోని కాళేశ్వరం అని వివరించారు. ప్రతి సీజన్‌కు 45 లక్షల ఎకరాలకు సాగునీటిని అందిస్తున్నామని... అన్ని రకాల అనుమతులను తీసుకొని, నిర్వాసితులకు సరైన పరిహారం ఇచ్చి కేవలం మూడేళ్లలోనే ప్రాజెక్టును పూర్తి చేసి దేశం మొత్తం నివ్వెరపోయేలా చేశామని పేర్కొన్నారు. కేసీఆర్ నేతృత్వంలో దేశంలోనే తొలిసారి కోటి ఇళ్లకు మిషన్ భగీరథతో సురక్షిత మంచినీటిని అందించినట్లు– వివరించారు.

# రాజకీయ కక్షతోనే కాళేశ్వర కమిషన్

మొదటి పేజీ తరువాయి

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరు కావాలని నిర్ణయం తీసుకున్నట్లు ఇటీ–వల తెలిసింది. జూన్ 5న కమిషన్ ఎదుట విచారణకు హాజరుకావాలని ఈ నెల 21న జస్టిస్ ఘోష్ నోటీసు పంపారు. దానికి స్పందించి హాజరుకావాలా లేదా అన్నదానిపై కేసీఆర్ న్యాయ నిపుణులతోనూ, పార్టీ నాయకుల తోనూ చర్చిస్తున్నారు. కమిషన్ ఎదుట హాజరై అభిప్రాయాలను చెప్పడమే మంచిదని, కాళేశ్వరం ప్రాజెక్టు ప్రాధాన్యం, తక్కువ సమయంలోనే నిర్మించిన తీరు ఇలా అనేక అంశాలను కమిషన్‌కు వివరించవచ్చని నాయకులు చేసిన సూచనతో ఏకీభవించిన కేసీఆర్ హాజరుకావాలని నిర్ణయించినట్లు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది.

## 2.10 లక్షల మంది ఇందిరమ్మ లబ్ధిదారులు

మొదటి పేజీ తరువాయి

60శాతం ఇందిరమ్మ కమిటీలు ఎంపిక చేస్తాయి. కేటీఆర్ జాబితా ఇవ్వలేదు.. అధికారులనే ఎంపిక చేయమన్నారు. ఐటీడీఏ పరిధిలో చెంచులకు 9,200 ఇళ్లు మంజూరు చేశాం. హైదరాబాద్‌లోని 16 స్లమ్స్‌లో నాలుగంతస్తుల భవనాలు నిర్మిస్తాం. వరంగల్, నిజామాబాద్, కరీంనగర్, మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాల్లోనూ ఇదే తరహాలో నిర్మిస్తాంఅని మంత్రి తెలిపారు.

# ఆపరేషన్ కగార్ దుర్మార్గం

మొదటి పేజీ తరువాయి

స్పందించకుండా మారణకాండను కొనసాగించడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. ఇటీవల నిర్వహించిన సరస్వతి పుష్కరాల్లో స్థానిక ఎంపీ గడ్డం వంశీని ఆహ్వానించకపోవడాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. గతంలో యాదగిరిగుట్టలో కూడా రేవంత్ రెడ్డి కుటుంబాన్ని ఆసనాలలో కూర్చుండబెట్టి , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కింది ఆసనాలలో కూర్చోబెట్టి అవమానించారని దుయ్యబట్టారు. అనంతరం ఇటీవల మృతి చెందిన సీనియర్ జర్నలిస్టు మునీర్ కుటుంబ సభ్యులను ఆమె పరామర్శించారు.

# నేవీ రంగంలోకి దిగివుంటే పాక్ ముక్కలయ్యేది

మొదటి పేజీ తరువాయి

సిందూర్ సమయంలో భారత నేవీ రంగంలోకి దిగి ఉంటే.. ఈసారి పాక్ నాలుగు ముక్కలు అయ్యేది. ఆపరేషన్ సిందూర్ సమయంలో నేవీ మౌనంగా తన పని చేసుకుపోయింది. ప్రతీ భారతీయుడ్ని ఆశ్చర్యపరిచింది. మౌనంగా ఉంటూనే పాక్ ఆర్మీని ఓడించటంలో విజయవంతం అయింది. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా ఎయిర్‌ఫోర్స్ పాక్ టెర్రర్ బేస్‌లను ధ్వంసం చేసింది. అప్పుడు భారత నేవీ బలగాలు ఎంతో దూకుడుగా అరేబియా మహా సముద్రంలో మోహరించాయి. పాక్ నేవీ.. నీటి సరిహద్దులు దాటి ఇటు–వైపు రావడానికి ధైర్యం చేయలేకపోయింది. పాకిస్థాన్ చాలా అదృష్టం చేసుకుంది. ఒకవేళ ఆపరేషన్ సిందూర్ సమయంలో నేవీ రంగంలోకి దిగి ఉంటే పాక్ పరిస్థితిదారుణంగా ఉండేది.ఇప్పటివరకూ జరిగిందంతా వామ్అప్ మాత్రమే. ఈసారి పాకిస్థాన్ యుద్ధానికి దిగితే.. నేవీ కూడా రంగంలోకి దిగుతుంది. అప్పుడు పాక్ పరిస్థితి ఏమవుతుందో ఆ దేవుడికే తెలియాలని అన్నారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక
మన కోసం మన వార్త



తెలంగాణ ఉమ్మడి జిల్లాలు
శనివారం 31 -5 -2025



## రాష్ట్ర ఐటీ పరిశ్రమల మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

### ఘనంగా నిర్వహించిన రాష్ట్ర బ్రాహ్మణ సేవాసమితి నాయకులు



చెన్నూరి అన్వేషి
ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త

రాష్ట్ర ఐటీ మరియు అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు (56)జన్మదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి. శ్రీ వైష్ణవి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు. దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ బాబు గారి జన్మదిన పురస్కరించుకొని కేకు కట్ చేసి మున్ముందు మరెన్నో ఉన్నతమైన పదవులు అధిరోహించాలని తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు పోచంపల్లి రమణారావు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నూరి లక్ష్మీనర్సింహా రావు,రాష్ట్ర ఉపాధ్యక్షులు కానాల శ్యాంసుందరరావు, దేవులపల్లి రంగారావు, దేవులపల్లి అశోక్ కుమార్, కరకంపట్ల రామారావు, గూడ జయరాం,ఊరె ప్రసాదరావు గుడా రాజేశ్వరరావు, నర్వ రఘు గూడరాజు. వెలిదండ శ్రీనివాసరావు పాల్గొన్నారు.సమావేశం అనంతరం రాష్ట్ర బ్రాహ్మణ సంఘ నాయకులు శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయ ట్రస్ట్ కమిటీ సభ్యులు కానాల శ్యాంసుందర రావు ఆధ్వర్యంలో దేవాలయంలో శ్రీధర్ బాబు కుటుంబ సభ్యుల గోత్రనామాలతో పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.

## సూర్యాపేట జిల్లా కేంద్రం పాత మిర్చి యార్డులో ప్రెస్ క్లబ్ భవనం నిర్మించాలి

### జర్నలిస్టు భవనం నిర్మించేంతవరకు పోరాటం ఆగదు
### అవసరమైతే నిరాహార దీక్ష చేస్తా
### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి వినతి పత్రం అందించిన టీఎస్ జెఏ రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి



నీలగిరి వార్త, సూర్యాపేట:-

సూర్యాపేట జిల్లా కేంద్రంలో గల పాత మిర్చి యార్డులో ప్రెస్ క్లబ్ భవనాన్ని నిర్మించాలని కోరుతూ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ అసోసియేషన్ (టీఎస్ జే ఏ) వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి శుక్రవారం వినతి పత్రం అందించారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో పాల్గొన్న మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ప్రసంగించిన అనంతరం యాదగిరి జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి ప్రత్యేక వినతిని తెలిపారు. ఎంతో చరిత్ర కలిగిన సూర్యాపేట జిల్లా కేంద్రంలో సమాజంలో ఫోర్త్ ఎస్టేట్ మీడియాకు నిలువ నీడ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు పక్కా భవనం లేక చెట్ల కింద ప్రైవేటు భవనాల కింద టీ స్టాల్ వద్ద హోటల్లో గడపాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. అందరికీ అందుబాటులో ఉండేలా అన్ని సౌకర్యాలతో కూడిన పక్క భవనాన్ని 500 గజాల స్థలాన్ని కేటాయించి నిర్మించాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో పక్క బిల్డింగులు ఏర్పాటు చేయాలని,ఇంకా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరారు.లేని పక్షంలో నిరాహార దీక్ష చేపడుతానని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమైన సంగతి రాజకీయ నాయకులు ప్రభుత్వాలు ప్రజా ప్రతినిధులు అధికారులు మర్చిపోవద్దన్నారు. అదేవిధంగా సూర్యాపేటలో ఉన్న అన్ని యూనియన్ల జర్నలిస్టులు అంతరంగిక సమస్యలన్నీ పక్కన పెట్టి జర్నలిస్టు భవనాన్ని ఏర్పాటు చేసుకునేందుకు కలిసి రావాలని పిలుపునిచ్చారు.

## మహానాడులో పాల్గొన్న తెలుగుదేశం నాయకులు పైడి గోపాల్ రెడ్డి

### ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ




కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో కడప జిల్లాలో జరిగిన తెలుగుదేశం మహానాడు కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం నుండి కామారెడ్డి జిల్లా నాయకులు పైడి గోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కూడా టిడిపిని బలోపేతం చేసేందుకు టిడిపి నాయకులు కృషి చేయాలని తెలంగాణ ప్రాంత టిడిపి నాయకులు కోరారు. పైడి గోపాల్ రెడ్డి జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జిగా మహానాడు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోపాల్ రెడ్డితో మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో కూడా స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి నాయకులను నిలబెట్టాలని అలాగే పూర్వ వైభవం తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. గోపాల్ రెడ్డి మాట్లాడుతూ తప్పకుండా జిల్లా మొత్తం తిరిగి టిడిపిని మరింత బలోపేతం చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. పైడి గోపాల్ రెడ్డి తో పాటు జిల్లా టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం సైనికులుగా పని చేయాలి

### దేవరకొండ నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తా
### పార్టీకి నమ్ముకున్న కార్యకర్తలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో సముచిత స్థానం కల్పిస్తా
### దేవరకొండ మండల కార్యకర్తల ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్



దేవరకొండ నీలగిరి వార్త

కాంగ్రెస్ పార్టీ కోసం శ్రమించే ప్రతి కార్యకర్తను పార్టీ ఎన్నటికీ మర్చిపోదని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. దేవరకొండ మండలంలోని కొండభీమన పల్లి గ్రామ సమీపంలో ఉన్న దొంతినేని సంపతమ్మ ఫంక్షన్ హాల్ లో దేవరకొండ మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలతో ముఖాముఖి సమావేశం నిర్వహించిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో గ్రామ గ్రామాన తన గెలుపు కోసం కార్యముకులైన ప్రతి కార్యకర్తను తాను ఎన్నటికీ మర్చిపోలేనని ఒక్కొక్క కార్యకర్త సైనికుల్లా పనిచేసే 30 వేల మెజారిటీని తీసుకువచ్చారని అది తాను జీవితాంతం మర్చిపోలేనని తెలిపారు. పార్టీతోపాటు దేవరకొండ నియోజకవర్గం అభివృద్ధి కోసం అహర్నిశలు పని చేస్తున్నానని తెలిపారు సంక్షేమం ఒకవైపు దూసుకు దూసుకు వెళుతూ విద్యా వైద్యం ఆరోగ్యం రహదారి మంచినీటి సమస్య విద్యుత్తు లాంటి సమస్యలకు శాశ్వత పరిష్కారాన్ని చూపించే విధంగా భవిష్యత్తు ప్రణాళికలను రూపొందించుకున్నట్లు తెలిపారు. అనంతరం దేవరకొండ మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల ముఖ్య కార్యకర్త కార్యకర్తలతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించి గ్రామంలో అభివృద్ధి కి కావాల్సినటువంటి సలహాలు సూచనలతో పాటు పార్టీ కార్యకర్తల నాయకుల మధ్య సమన్వయాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లోకసాని శ్రీధర్ రెడ్డి,నల్గొండ పార్లమెంట్ కన్వీనర్ ఎంఎ సిరాజ్ ఖాన్ మాజీ మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నరసింహ శిరం దాసు డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, జూలూరు ధనలక్ష్మి బాల నారాయణ గౌడ్ మారుపాకుల సురేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్ర నగేష్, సంకేపల్లి యాదవేందర్ రెడ్డి, నరేష్ రెడ్డి అల్వాల్ రెడ్డి, ధనరాజ్,



పోతురాజు లింగంరాజ్ ,జెల్ల విష్ణు, వెంకటయ్య నేతుల మల్లేష్, కంకటి మల్లేష్ , గొట్టే వెంకట్ ,వెంకటయ్య, లక్ష్మణ్ నారీమల్ల నాగయ్య, నెరుకంటి వెంకటయ్య ,నాగరాజు, రజనీకాంత్, పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన కొండ భీమనపల్లి మాజీ సర్పంచ్ విద్యావతి వెంకట్ రెడ్డి

### అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరిక
### పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ నీలగిరి వార్త

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా పాలన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. దేవరకొండ మండలంలోని కొండ భీమనపల్లి మాజీ సర్పంచ్ మునుకుంట్ల విద్యావతి వెంకట్ రెడ్డి లు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి శుక్రవారం గ్రామాల్లో జరిగిన కార్యకర్తల ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొని కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఎమ్మెల్యే తెలిపారు. రైతు సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని ప్రభుత్వం



ఎన్నికల హామీని నెరవేరుస్తూ ప్రజలకు ప్రజాపాలన ప్రభుత్వాన్ని అందిస్తుందని గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పనిచేయడానికి పార్టీలో చేరుతున్నారని తెలిపారు. రైతు రుణమాఫీ రైతు భీమా సన్నబియ్యం ఉచిత విద్యుత్తు గృహజ్యోతి మహాలక్ష్మి రైతు భరోసా లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టిందని ఆయన అన్నారు. పార్టీల చేరిన ప్రతి కార్యకర్తను అక్కున చేర్చుకొని సముచితమైన స్థానాలను కల్పిస్తామని



ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు లోకసాని శ్రీధర్ రెడ్డి , నల్లగొండ పార్లమెంట్ కన్వీనర్ ఎంఏ సిరాజ్ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నరసింహ , మారుపాకుల సురేష్ గౌడ్, జూలూరు ధనలక్ష్మి బాల నారాయణ గౌడ్ ,శిరందాసు కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి వద్ద అండర్ పాస్ బ్రిడ్జి నిర్మించాలని నిరసన

నీలగిరి వార్త కోదాడ నియోజకవర్గం సీఆర్కే, సూర్యాపేట

జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి చొరవ చూపాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ డిమాండ్

కోదాడ నుండి చిలుకూరు మండలం రామాపురం గ్రామం వెళ్లే %చీఎ% 65 జాతీయ రహదారి వద్ద వెంటనే అండర్పాస్ బ్రిడ్జి నిర్మించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు రావాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ డిమాండ్ చేశారు ఈ మేరకు శుక్రవారం చిలుకూరు మండలంలోని పలు గ్రామాలకు చెందిన మాజీ ప్రజాప్రతినిధులు వివిధ రాజకీయ పార్టీల నాయకులతో కలిసి కోదాడలోని %చీఎ% 65 జాతీయ రహదారి వద్ద నిరసన తెలిపిన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ %చీఎ% 65 జాతీయ రహదారి నిర్మాణం జరిగిన నాటి నుంచి చిలుకూరు మండలంలోని రామాపురం పాత కొండాపురం కొత్త కొండాపురం ఆర్లగూడెం పలు గ్రామాల ప్రజలు నిత్యం ఈ రోడ్డుపై ప్రయాణం చేస్తుండడంతో ఇక్కడ అండర్పాస్ బ్రిడ్జి నిర్మించాలని పలుమార్లు ప్రజాప్రతిధులకు సంబంధిత అధికారులకు వేడుకున్న ఇక్కడ అండర్పాస్ నిర్మించకపోవడంతో అనేకమంది ప్రజలు ఇప్పటికే ప్రాణాలు



కోల్పోగా నిత్యం ఈ రోడ్డుపై ప్రయాణం చేస్తున్న గ్రామాల ప్రజలతోపాటు రామాపురం గ్రామంలో నిర్మించి ఉన్న ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు చదువు కోసం పలు ప్రాంతాల నుంచి నిత్యం తమ ప్రాణాలను అరచేతుల్లో పెట్టుకొని ప్రయాణం సాగించవలసిన పరిస్థితి దాపరించింది కావున ఇట్టి అండర్పాస్ బ్రిడ్జి నిర్మాణం కోసం గౌరవ కోదాడ శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి గారు గౌరవ జిల్లా మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గార్లు మరియు రాష్ట్ర రోడ్డు భవన నిర్మాణంలో శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



గారు వెంటనే స్పందించి కేంద్ర రోడ్డు భవన నిర్మాణాల శాఖ మంత్రితో సంప్రదించి వెంటనే అండర్పాస్ బ్రిడ్జి నిర్మాణం కోసం కృషి చేయాలని లేకుంటే ప్రజాస్వామ్య పద్ధతిలో అండర్పాస్ బ్రిడ్జి నిర్మాణం కోసం తమ సంఘం ఆధ్వర్యంలో ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని వెల్లడించారు ఈ కార్యక్రమంలో చిలుకూరు మండలంలోని రామాపురం గ్రామానికి చెందిన పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు పలు రాజకీయ పార్టీల ప్రతినిధులు మరియు గ్రామ ప్రజలు ఆయా గ్రామాల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## 14 పంటలకు కనీస మద్దతు ధర పెంచడంపై మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:

భారతీయ జనతా కిసాన్ మోర్చా కామారెడ్డి శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర శాఖ పిలుపు మేరకు 14 పంటలకు కనీస మద్దతు ధర పెంచి రైతుల మోముల్లో సంతోషాన్ని తెచ్చిన ప్రధాని మోదీ చిత్ర పటానికి కామారెడ్డి జిలా కేంద్రంలోనీ నిజాం సాగర్ చౌరస్తా లో పాలాభిషేకం చేయటం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు మాట్లాడుతూ రైతన్నల సంక్షేమం కోసం మన మోదీ చేస్తున్న మంచికై చేస్తున్న నరేంద్ర కి మద్దతుగా నేడు కిసాన్ మోర్చా నాయకులు పాలాభిషేకం చేయటం జరిగింది అని, అన్నదాతలకు అండదండగా నిలుస్తున్న నరేంద్ర మోదీ కి సదా, సర్వదా రుణపడి ఉంటామని అన్నారు. అన్నదాతకు మోదీ మద్దతు 14 ఖరీఫ్ పంటలకు ధర పెంపు చేసిందని, వరి మద్దతు ధర పెంపుతో క్వింటాకు రూ.2,369 అయిందని అన్నారు. ఒక వైపు కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం జిలుగులు, జనుము సబ్సిడీ విత్తనాలపై రెట్టింపు చేసి రైతులపై కక్ష సాధింపు చేస్తుందని అన్నారు.

అంతే కాకుండా ఎంఎస్పీకై రూ. 2.70 లక్షల కోట్ల కేటాయింపు హర్షణీయం అని అన్నారు. రైతులకు వడ్డీ రాయితీకై రూ. 15,642 కోట్ల నిధులు, పెట్టుబడిపై రైతులకు 50% లాభం ఉండేలా నిర్ణయం మోది ప్రభుత్వం రైతుల పట్ల చిత్తశుద్ధి తెలియజేస్తుందని అన్నారు.గతేడాదితో పోలిస్తే ఎంఎస్పీ పెరిగిన పంటలు వరి సాధారణ, గ్రేడ్-ఏ కి క్వింటాలు రూ.69 పెంపు, జొన్నలు క్వింటా రూ. 328 పెంపు, సజ్జలు క్వింటా



రూ.150 పెంపు, రాగులు క్వింటా రూ.596 పెంపు, మొక్క జొన్న క్వింటా రూ.175 పెంపు, కందిపప్పు క్వింటా రూ.450 పెంపు, పెసర్లు క్వింటా రూ.86పెంపు, మినుములు క్వింటా రూ.400 పెంపు, వేరుసెనగ క్వింటా రూ.480 పెంపు, పొద్దుతిరుగు క్వింటా రూ.441 పెంపు, సోయాబీన్ క్వింటా రూ.436 పెంపు, కుసుములు క్వింటా రూ.579 పెంపు, ఒలిసెలు క్వింటా రూ.820 పెంపు పత్తి క్వింటా రూ.589 పెంపు జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిలా అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ రావు, కిసాన్ మోర్చా నాయకులు గంగారెడ్డి, ఆనందరావు, లింగారావు, రాజు, జైపాల్ రెడ్డి, నరసింహ రెడ్డి, వీరేశం, రైతులు పాల్గొన్నారు.

# గంజాయి చాక్లెట్లు విక్రయించేందుకు యత్నించిన ముగ్గురు అరెస్ట్

### రూ.15 వేల విలువైన గంజాయి చాక్లెట్లు స్వాధీనం.



**ముదిగొండ, నీలగిరి వార్త మే 30.**
ముదిగొండ మండలంలోని ఇండస్ట్రియల్ ఏరియాలో గంజాయి మిశ్రమంతో తయారైన చాక్లెట్లను అక్రమంగా విక్రయించేందుకు ప్రయత్నించిన ముగ్గురు వ్యక్తులను ముదిగొండ పోలీసులు పట్టుకున్నారు. వారి వద్ద నుండి రూ.15,000 విలువైన 280 గంజాయి చాక్లెట్లు, మూడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.మాదక ద్రవ్యాల అక్రమ రవాణా మరియు విక్రయంపై సమాచారం ఆధారంగా ముదిగొండ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఓ. మురళి నాయకత్వంలో ప్రత్యేక బృందాలు రూపొందించి, తేది 29.05.2025న రాత్రి నుండి మండలంలోని పాన్ షాపులు, కిరాణా దుకాణాల్లో విస్తృత తనిఖీలు చేపట్టారు.ఈ క్రమంలో తేది 30.05.2025 సాయంత్రం 4 గంటల సమయంలో లింగామంతుల స్వామి గుడి సమీపంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసు బృందం, అనుమానాస్పదంగా ప్రవర్తిస్తున్న ముగ్గురు వ్యక్తులను గమనించి, వారిని వెంటాడి పట్టుకున్నారు. వారిని విచారించగా, వారు గంజాయి చాక్లెట్లు విక్రయిస్తున్నట్లు వెల్లడించారు.

**పట్టుబడ్డ వారు:**
1. గుమ్మడిదడ సత్యనారాయణ (52): ముదిగొండకు చెందిన కిరాణా షాప్ యజమాని
2. ఉమేష్ కుమార్ (26): ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఆర్కే గ్రానైట్ ఫ్యాక్టరీ వర్కర్
3. రింకు కుమార్ (32): ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఆర్కే గ్రానైట్ ఫ్యాక్టరీ వర్కర్

వీరు ఉత్తరప్రదేశ్‌లోని మిశ్రీ పట్టణంలో బస్టాండ్ సమీపంలోని వికాస్ అనే వ్యక్తి షాపులో నుంచి 13 గంజాయి చాక్లెట్ల ప్యాకెట్లను కొనుగోలు చేసి ముదిగొండకు తీసుకువచ్చారు. వీటిలో భాగంగా 7 ప్యాకెట్లను గుమ్మడిదడ సత్యనారాయణకు విక్రయించి, అతను ఫ్యాక్టరీల కార్మికులకు అధిక ధరలకు అమ్ముతూ డబ్బులు సంపాదిస్తున్నాడు. పోలీసుల దాడి సమయంలో మిగిలిన రెండు ప్యాకెట్లను విక్రయించేందుకు వచ్చిన సమయంలో వారు పట్టుబడ్డారు.పోలీసులు వారి వద్దనుండి ఒక్కో ప్యాకెట్‌లో 40 చాక్లెట్లు ఉండేలా మొత్తం 280 గంజాయి చాక్లెట్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు ఆధారంగా వారిపై ముదిగొండ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు సమాచారం.ఈ ఘటనపై స్పందించిన ఇన్స్పెక్టర్ ఓ. మురళి గారు మాట్లాడుతూ, "ఇలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. అవసరమైతే పీడీ యాక్ట్ అమలు చేస్తాం. యువతను మత్తు పదార్థాల నుంచి రక్షించేందుకు ముదిగొండ పోలీసులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటారు" అని సీఐ మురళి హెచ్చరించారు.

# పలు కాలనీల సమస్యలపై మేయర్ జి డబ్ల్యు ఎం సి అడిషనల్ కమిషనర్ దృష్టికి..



**వరంగల్ సిటీ నీలగిరి వార్త.**
వరంగల్ జిల్లా జి డబ్ల్యు ఎం సి పరిధిలోని 28 వ డివిజన్ బీజేపీ కార్పొరేటర్ గందే కల్పనా నవీన్ అధ్వర్యంలో హంటర్ రోడ్ లో గల సాయి నగర్ కాలనీ, ఎన్టిఆర్ కాలనీ , బృందావన్ కాలనీ భద్రకాళి కాలనీ, సంతోషిమాత కాలనీ, ముంపు ప్రాంతాల్లో నీ సమస్యల పై అడిషనల్ కమిషనర్ కి స్థానికులు బీజేపీ నేతలో కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగిందనీ తెలిపారు. తదనంతరం మేయర్‌తో కలసి ముంపు ప్రాంతాలను కురుస్తున్నందున ముంపు ప్రాంతాల్లో లోని సమస్యల పై వివరాలను తెలుపుతున్న సందర్భంలో బీజేపీ వారికి ఏమీ సంబంధం బీజేపీ వారికి అయితే అపాయింట్మెంట్ కూడా ఇవ్వక పోతును అని మేయర్ అన్నారనీ తెలిపారు. ఈ సందర్భంగా గందే నవీన్ మాట్లాడుతుండగా కార్పొరేటర్ ఉండగా నివు ఎందుకు మాట్లాడుతున్నావ్ అని మేయర్ అనగా ఒక్క పౌర్రిణిగా అడుగుతున్న అంటూ అనగానే సరే పని ఎలా జరగదు అంటూ మేయర్ వెళ్ళి పోవడంతో బీజేపీ వారికి ఇలా ఉంటే సామాన్యుల పరిస్థితి ఏంటి అని అన్నారు. మేయర్ తీరు పట్ల బీజేపీ నాయకులు అసహనం వెక్త పరుస్తూ ప్రజా స్వామ్యం లో ప్రజా ప్రతినిధులను కలిసే హక్కు కూడా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం లో కరువైంది అని ఇది ప్రజలు గమనిస్తున్నారు అని అన్నారుకార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ షా, ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్, ఎరుకల రఘునరెడ్డి, కోశాధికారి కూచన క్రాంతి, ప్రచార కార్యదర్శి బైరి శ్యామ్, రజక సెల్ కన్వీనర్ కొత్తపల్లి రాజేష్,కిసాన్ మోర్చా అధ్యక్షులు బైరి నాగరాజు, గోల రాజు, 28వ డివిజన్ స్థానికులు సిద్ధి రాములు, దవ్లాగర్ శ్రీనివాస, నంగునూరు సంజీవ్, ఎర్ర శ్రీధర్, బండి విజయకుమార్, రంగు మధు, శ్రీధర్ అర్ర, పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ



**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**
బల్దియా పరిధి 41 వ డివిజన్ లో ప్రత్యేక అభివృధి నిధులు ఎస్ డి ఎఫ్ రూ.34 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు డ్రైన్ నిర్మాణ పనులకు శుక్రవారం శంకుస్థాపన చేసిన రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ.
ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద కార్పొరేటర్లు, బల్దియా ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అనంత సాహితి నూతన కార్యవర్గం ఎన్నిక

### నూతన అధ్యక్షులుగా టి. ఆశీర్వాదం



**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**
అనంత సాహిత్య సాంస్కృతిక వేదిక రెండు సంవత్సరాలకు (2023-2025) గాను ఎన్నుకున్న కార్యవర్గ పదవీ కాలం ఈ నెలలో ముగిసిన సందర్భంగా నూతన కార్యవర్గాన్ని రాబోయే రెండు సంవత్సరాలకు (2025-2027)గాను ఈ క్రింది కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు అధ్యక్షులుగా టి.ఆశీర్వాదం, ప్రధాన కార్యదర్శిగా కే.మల్లేశం, గౌరవ అధ్యక్షులుగా . బొబ్లాద్ రాఘవేంద్ర చార్యులు, ఉపాధ్యక్షులుగా వడిచర్ల సత్యం, కోశాధికారిగా డాక్టర్ మున్నూరు, రాజు సహకార్యదర్శిగా ఈడిగ సుధాకర్ గౌడ్, సంయుక్త కార్యదర్శిగా కె.రెడ్యా రాథోడ్, మహిళా కార్యదర్శులుగా శ్రీమతి అనురాధ శ్రీమతి సునీత, సాంస్కృతిక కార్యదర్శిగా పసుల హనుమంతు, కార్యాలయ కార్యదర్శులుగా బండి మల్లికార్జున్ దివాకర శాస్త్రి, ప్రచార కార్యదర్శులుగా ఎన్నారం శ్రీనివాస్ అంజిలప్ప, మీడియా కార్యదర్శులుగా టి.సంజీవ్ మమ్మద్ రవూఫ్ కే.శ్రీనివాస్, ప్రధాన సలహాదారులుగా శ్రీతుల్జారామ్ సింగ్ ఠాకూర్, సలహాదారులుగా శ్రీ బీ. పి నర్సింలు గుప్త, డాక్టర్ బాగయ్య, డాక్టర్ మలుగ అంజయ్య, కోటం చంద్రశేఖర్, బి.ఎన్ గౌడ్,డాక్టర్ ఈటల సమ్మన్న, పట్టాల అశోక్, కడియాల మధుసూదన్ రావు, గుడ్ల పరమేశ్వర్, శెట్టి రాచప్ప గారలను ఎన్నుకున్నట్లు వ్యవస్థాపకులు దోరవేటిచెన్నయ్య వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ తూర్పు మల్లారెడ్డి . ఒక సంయుక్త ప్రకటనలో తెలియజేశారు అలాగే వివిధ ప్రాంతాలకు సంబంధించి ఈ క్రింది వారిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు కొడంగల్ నుండి మాసాని వెంకటయ్య మహేష్ కురుమ, పరిగి నుండి



చిగురాలపల్లి ప్రసాద్ మహమ్మద్ ఉస్మాన్ అలీ, బంటారం నుండి వెంకట ధర్మచక్ర, ధారూర్ నుండి కుమ్మరి శ్రీనివాస్ బైండ్ల నర్సింలు, తాండూరు నుండి ప్రతిభ భారతి కరణం మాణిక్ రావు హాజీపూర్ శ్రీనివాస్, శంకర్పల్లి నుండి శ్రీనివాస్ మధుర, కులకచెర్ల నుండి పల్లె శీనయ్య దండు వెంకట్ రాములు, యాలాల్ నుండి వంశరాజ్ వెంకట్, మహమ్మదాబాద్ నుండి మల్లేశం, నంచర్ల నుండి శ్రీనివాస్, వికారాబాద్ నుండి బూరెంరాజుజంగంమల్లేశం, సంగారెడ్డి నుండి మా అమ్మ షరీఫ్ సంజీవులు ఏకగ్రీ వంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారిగా వ్యవహరించిన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు నర్సింలు తెలపడం జరిగింది.

# వర్ధనగర్ కాలనీలో శ్రీ నల్లపోచమ్మ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం





**హయత్ నగర్ నీలగిరి వార్త (మే 30):**
ఎల్బీనగర్ నియోజకవర్గం మనసురాబాద్ డివిజన్ లోని వర్ధన్ నగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మ అమ్మవారి దేవాలయం లో విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. వేద పండితుల అధ్వర్యంలో మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు, హెూమాలు, వేదపండితుల మంత్రోచ్చారణలతో మహోత్సవాలు కొనసాగనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం శుక్రవారం ఉదయం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం అనంతరం మహా అన్నదానం నిర్వహించారు. శనివారం సాయంత్రం 6 గంటలకు గంగ తిప్పా పూజా కార్యక్రమం వైభవంగా జరగనుంది. జూన్ 1వ తేదీ ఆదివారం ఉదయం 8 గంటలకు అమ్మవారి కళ్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులవ్వాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.
విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు హాజరు కానున్నారని కాలనీవాసులు పాల్గొంటారని, అమ్మవారి దర్శనం తీసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆశీస్సులు పొందుతారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తుల కోసం అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు. ఆలయ ప్రాంగణం భక్తుల శ్రద్ధా భక్తులతో కిటకిటలాడింది.ఈ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు ఆలయ కమిటీ సభ్యులు, వలంటీర్లు, కాలనీవాసులు ప్రత్యేక కృషి చేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

# వంద రోజుల ప్రణాళికను పక్కాగా అమలు చేయాలి

### నగర మేయర్ గుండు సుధారాణి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**
ప్రభుత్వ ఆదేశానుసారం బల్దియా ద్వారా రూపొందించిన వంద రోజుల కార్యాచరణ ప్రణాళికను పక్కా గా అమలు చేయాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అన్నారు.బుధవారం బల్దియాలోని మేయర్ ఛాంబర్ లో వందరోజుల ప్రణాళిక అమలు చేయు తీరుపై మేయర్ అధికారులతో సమీక్షించి సమర్థవంతంగా అమలు పరచుటకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ జూన్ రెండవ తేదీ నుండి సెప్టెంబర్ 9వ తేదీ వరకు బల్దియా ద్వారా 100 రోజులపాటు చేపట్టే కార్యక్రమాల గురించి వివరిస్తూ బల్దియా వ్యాప్తంగా పచ్చదనం పరిఢవిల్లేలా 100 రోజుల కార్యక్రమంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని, వర్షాకాలంలో నగరం ముంపు నివారణ చర్యలు భాగంగా గ్రేటర్ వరంగల్ లోని 36 ప్రధాన నాలాల్లో 121 లక్షల రూపాయల వ్యయంతో కొనసాగుతున్న పూడికతీత పనులను పూర్తి చేయాలని, ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ప్రచారం నిమిత్తం గోడలపై రాతలను మ్యునాల్ పెయింటింగ్ లను వెయ్యడం ప్రదేశాలు గుర్తించాలని, వరద నీరు సాఫీగా వెళ్లేలా చర్యల్లో భాగంగా నాలాలలో ఉన్న బ్లాకే జ్ ప్రాంతాలను గుర్తించి మెష్ లు ఏర్పాట్లు చేయాలని, కార్పొరేషన్ పరిధిలో రెండు జంక్షన్ లను అభివృద్ధి సుందరీకరణ చేయాలని, హనుమకొండ లోని బాల సముద్రం, వరంగల్‌లో ఒక్కొక్కటి చొప్పున రెండు పార్కులను అభివృద్ధి చేయాలని, రహదారుల మరమ్మత్తులు



ఏర్పడే గుంతలను ఎప్పటికప్పుడు పూడ్చాలని, పట్టణ ప్రణాళిక విభాగం ద్వారా శిథిలావస్థలో ఉన్న గృహాలను గుర్తించి ఎలాంటి ప్రాణం నష్టం ప్రజలకు జరగకుండా చర్యలు తీసుకుంటూ, నోటీసులు జారీ చేసి శిథిలావస్థ నిర్మాణాలను తొలగించాలని, ఆరేళ్ల ద్వారా భువన్ సర్వే నిర్వహించాలని, డి ఆర్ ఎఫ్ సిబ్బంది తగినంత ఎక్విప్మెంట్, డి వాటరింగ్ పంప్స్, బోట్ లతో సిద్ధంగా ఉండాలని, పారిశుద్ధ్యం ప్రణాళిక బద్ధంగా నిర్వహిస్తూ అంతర్గత మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు.అన్ని మంచినీటి వనరులను పరిశుభ్రం చేయాలని, జి డబ్లుఎంసి లోని 125 ఈఎస్ఎల్ఆర్ లను, వాటర్ ట్రీట్మెంట్ క్రమం తప్పకుండా శుభ్రం చేయడంతో పాటు క్లోరినేషన్ లెవెల్స్ పరిశీలించాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కమిషనర్ జోన, సి ఎం హెచ్ ఓ రాజిరెడ్డి, ఇన్చార్జి ఎస్ ఈ శ్రీనివాస్, ఇంచార్జ్ సిపి రవీందర్ రాడేకర్, ఉప కమిషనర్ ప్రసన్నారాన్ని, డిఎఫ్ శంకర్ లింగం డీఈలు,ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

### తాసిల్దార్ సునీతా ఎల్జిబెత్



**ముదిగొండ నీలగిరి వార్త మే 30.**
ముదిగొండ మండలంలో జూన్ 3 నుంచి 17 తేదీ వరకు గ్రామాల్లో భూ సమస్యలపై భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ సునీత ఎలిజిబెత్ తెలిపారు. రెవెన్యూ సదస్సులను ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. భూ సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరు ఈ రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకొని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జూన్ 3వ తేదీనా ఎడవల్లి, ఎడవల్లి లక్ష్మీపురం, అమ్మపేట,4న గోకినపల్లి, బాణాపురం, 5న పెద్దమండవ,గంగాపురం, కట్టకూరు,6న గంధసిరి, నర్సాపురం, ఖానాపురం,9న సువర్ణపురం ,లక్ష్మీపురం, చిరుమర్రి, 10న కమలాపురం, మాదాపురం,11న మేడేపల్లి ,పమ్మి, మల్లన్న పాలెం,12న ముదిగొండ మల్లారం,13న ముత్తారం, వనంవారికిష్టాపురం, వల్లభి,16న వల్లాపురం, పండ్రెగుపల్లి,17న వెంకటాపురం రెవెన్యూ గ్రామాల్లో సదస్సులు జరుగుతాయని ఓ ప్రకటన లో తహసీల్దార్ తెలిపారు.

# అడిషనల్ డీసీపీగా భాధ్యతలు చేపట్టిన రాయల ప్రభాకర్ రావు



**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**
వరంగల్ పోలీస్ కమిషనరేట్ లా అండ్ ఆర్డర్ ట్రాఫిక్ విభాగం అదనపు డీసీపీ గా రాయల ప్రభాకర్ రావు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ను మర్యాద పూర్వకంగా కలుసుకొని మొక్కను అందజేశారు. ఆసిఫాబాద్ జిల్లా అడిషనల్ ఎస్పీ పనిచేస్తూ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు బదిలీ పై వచ్చిన ప్రభాకర్ రావు గతంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఏసీపీ గా పనిచేయడం తో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా లో వివిధ హెూదాల్లో సమర్ధవంతంగా పనిచేశారు.

# డీసీపీ జనార్ధన్ సేవలు స్ఫూర్తిదాయకం

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**
క్రైమ్స్ డీసీపీ జనార్ధన్ నేటి తరం పోలీస్ అధికారులకు స్ఫూర్తిదాయకంగా నిలిచిందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. రేపు డీసీపీ గా పదవీ విరమణ చేస్తున్న వరంగల్ పోలీస్ కమిషనరేట్ క్రైమ్స్ డీసీపీ బి.జనార్ధన్ వరంగల్ పోలీస్ కమిషనర్ ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ఎస్.ఐ పోలీస్ శాఖలో చేరి నేడు డీసీపీ హెూదా పదవీ విరమణ చేస్తూ, ఎన్నో విభాగాల్లో పనిచేసి క్లిష్టమైన కేసులను పరిష్కరించి.. నేటి తరం పోలీసులు డీసీపీ జనార్ధన్ ఆదర్శం తీసుకోవాలని తెలిపారు.

# ఎంసిపిఐరాష్ట్ర మహాసభలకు సహకరించిన వారందరికీ ధన్యవాదాలు

### మీరిచ్చిన స్ఫూర్తితో దేశవ్యాప్త ఐక్య ఉద్యమాలు చేపడతాం

### ఎంసిపిఐపొలిటి బ్యూరో సభ్యులు లింగంపల్లి శ్రీనివాసరెడ్డి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**
ఎంసిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పొలిటి బ్యూరో సభ్యులు లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మూడు రోజులపాటు మహాసభలకు రైతు ర్యాలీకి రైతు బహిరంగ సభకు వర్షం ఆటంకం సృష్టించినప్పటికీ భారీ బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసు అధికారులకు ఆర్థికాన్ని సహకరించి నా వర్తక, వాణిజ్య, పారిశ్రామిక అధిపతులకు, శ్రేయోభిలాషులకు కార్యక్రమాలకు హాజరైన యావత్ ప్రజానీకానికి మా కార్యక్రమాలు బయట ప్రపంచానికి తెలియజేసిన మీడియా మిత్రులకు ఈ సందర్భంగా ఎంసీపిఐ పార్టీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నది. ఇక మీదట రాష్ట్రంలోనూ దేశంలోనూ ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకొని అమలు చేస్తున్న సందర్భంలో ప్రజల పక్షాన మేము కొనసాగించే కార్యక్రమాలకు మీ సహాయ సహకారాలు ఇప్పుడు అందించిన విధంగానే ఎల్లవేళలా అందించాలని కోరుకుంటూ అందిస్తారని ఆశిస్తూ మరొకసారి విప్లవందనాలు తెలియజేస్తూ ఉన్నాను.
అదే సమయంలోదేశంలో విప్లవ పార్టీలను కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తూ దాడులు చేస్తూ ముందుకు సాగుతుందని దీన్ని తిప్పి కొట్టడం కోసం శ్రామిక వర్గ దృక్పథంతో



అందరినీ ఐక్యం చేస్తూ ఎంసిపిఐ ముందుకు పోతుందని అలాగే దేశవ్యాప్త ఐక్య ఉద్యమాలకు కమ్యూనిస్టు, వామపక్ష ఉద్యమాలను ఐక్యంగా ముందుకు తీసుకుపోవడం కోసం ఎంసిపిఐ పూనుకుంటుదాని వారు అన్నారు. దేశంలో కార్పొరేట్ సంస్థల శ్రమ దోపిడికి వ్యతిరేకంగా ఫ్యూడల్ వ్యవస్థకు వ్యతిరేకంగా సామ్రాజ్యవాద యుద్ధ సంస్కృతికి వ్యతిరేకంగా విప్లవ లక్షలతో ఎంసిపిఐ పార్టీ అసంఘటిత కార్మిక వర్గ నాయకత్వం ముందు పోతున్నది వారు తెలిపారు. నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తున్న కేంద్ర ప్రభుత్వం తక్షణమే ప్రభుత్వ సంస్థలను ఏర్పాటు చేసి యువత ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు అదేవిధంగా రైతాంగ సమస్యలపై కేంద్ర ప్రభుత్వ కపటం నీతిని తిప్పికొట్టేందుకు పోరాటాలు నిర్వహిస్తామన్నారు.ఈ విలేకరుల సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి నర్ల చంద్రశేఖర్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సింగతీ సాంబయ్య, మోర్తాల చందర్ రావు, పానుగంటి నరసయ్య, మాదం తిరుపతి జిల్లా నాయకులు బాషిపాక రమేష్ బిట్ల సమ్మయ్య రాములు పాల్గొన్నారు.

## సూర్యాపేట జిల్లా కేంద్రం పాత మిర్చి యార్డులో ప్రెస్ క్లబ్ భవనం నిర్మించాలి

**జర్నలిస్టు భవనం నిర్మించేంతవరకు పోరాటం ఆగదు**

**అవసరమైతే నిరాహార దీక్ష చేస్తా**

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి వినతి పత్రం అందించిన టీఎస్ జెఏ రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి**



నీలగిరి వార్త, సూర్యాపేట:-
సూర్యాపేట జిల్లా కేంద్రంలో గల పాత మిర్చి యార్డులో ప్రెస్ క్లబ్ భవనాన్ని నిర్మించాలని కోరుతూ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ అసోసియేషన్ (టీఎస్ జే ఏ) వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి శుక్రవారం వినతి పత్రం అందించారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో పాల్గొన్న మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ప్రసంగించిన అనంతరం యాదగిరి జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి ప్రత్యేక వినతిని తెలిపారు. ఎంతో చరిత్ర కలిగిన సూర్యాపేట జిల్లా కేంద్రంలో సమాజంలో ఫోర్త్ ఎస్టేట్ మీడియాకు నిలువ నీడ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు పక్కా భవనం లేక చెట్ల కింద ప్రైవేటు భవనాల కింద టీ స్టాల్ వద్ద హోటల్లో గడపాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. అందరికీ అందుబాటులో ఉండేలా అన్ని సౌకర్యాలతో కూడిన పక్క భవనాన్ని 500 గజాల స్థలాన్ని కేటాయించి నిర్మించాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో పక్క బిల్డింగులు ఏర్పాటు చేయాలని,ఇంకా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరారు.లేని పక్షంలో నిరాహార దీక్ష చేపడుతానని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమైన సంగతి రాజకీయ నాయకులు ప్రభుత్వాలు ప్రజా ప్రతినిధులు అధికారులు మర్చిపోవద్దన్నారు. అదేవిధంగా సూర్యాపేటలో ఉన్న అన్ని యూనియన్ల జర్నలిస్టులు అంతరంగిక సమస్యలన్నీ పక్కన పెట్టి జర్నలిస్టు భవనాన్ని ఏర్పాటు చేసుకునేందుకు కలిసి రావాలని పిలుపునిచ్చారు.

## మహానాడులో పాల్గొన్న తెలుగుదేశం నాయకులు పైడి గోపాల్ రెడ్డి

**ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ**




కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో కడప జిల్లాలో జరిగిన తెలుగుదేశం మహానాడు కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం నుండి కామారెడ్డి జిల్లా నాయకులు పైడి గోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కూడా టిడిపిని బలోపేతం చేసేందుకు టిడిపి నాయకులు కృషి చేయాలని తెలంగాణ ప్రాంత టిడిపి నాయకులు కోరారు. పైడి గోపాల్ రెడ్డి జహిరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జిగా మహానాడు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోపాల్ రెడ్డితో మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో కూడా స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి నాయకులను నిలబెట్టాలని అలాగే పూర్వ వైభవం తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. గోపాల్ రెడ్డి మాట్లాడుతూ తప్పకుండా జిల్లా మొత్తం తిరిగి టిడిపిని మరింత బలోపేతం చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. పైడి గోపాల్ రెడ్డి తో పాటు జిల్లా టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు డ్రైనేజీ పనులకు శంకుస్థాపన



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
బల్దియా పరిధి 41 వ డివిజన్ లో ప్రత్యేక అభివృద్ధి నిధులు ఎస్ డి ఎఫ్ రూ.34 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు డ్రైన్ నిర్మాణ పనులకు శుక్రవారం శంకుస్థాపన చేసిన రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ.
ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద కార్పొరేటర్లు, బల్దియా ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల్లో ధైర్యాన్ని కలిగించటానికే ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
ప్రజలకు ధైర్యాన్ని కలిగించటానికే ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు నిర్వహిస్తున్నామని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు.శుక్రవారం హన్మకొండ డివిజన్ పోలీసుల ఆధ్వ ర్యంలో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు నిర్వహిం చారు. వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా పాల్గొన్ని జెండా ఊపి ఈ కవాతు ప్రారంభించారు. హన్మకొండ బస్టాండ్, బ్రా హ్మణ వాడ, అలంకార్ జంక్షన్, హన్మకొండ చౌరస్తా మీదుగా అశోక జంక్షన్ వరకు ఈ కవాతు కొనసాగినది. ఈ సం దర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర హెూం శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమం వరంగల్ పోలీస్ కమి షనరరేట్ పరిధిలో ఏడు రోజుల పాటు వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఈ కవాతు నిర్వహించడం జరుగుతుందని. ఈ కవాతు ముఖ్య ఉద్దేశం ఎలాంటి అల్లర్లు, మత ఘర్షణ లు తలెత్తిన తక్షణమే స్పందించి స్థానిక పోలీసులకు సహకారం అందిస్తూ ప్రజలకు ప్రజలకు శాంతి భద్రతలపై భరోసా కల్పించడమే లక్ష్యంగా ఈ కవాతు నిర్వహిస్తున్నట్లుగా పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమం సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, ఆర్. ఏ. ఎఫ్ డిప్యూటీ కామాండెంట్ సరస్వతి, హన్మకొండ ఏసీపీ నర్సింరావు, ట్రాఫిక్ ఏసీపీ సత్య నారాయణ, ఇన్స్ స్పెక్టర్లు సతీష్,రవికుమార్, సత్యనారాయణ రెడ్డి తో పాటు ట్రాఫిక్, ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నాం



**రాష్ట్ర అటవీ దేవాదాయ పర్యావరణ శాఖ మంత్రి కొండ సురేఖ**

**19,41 డివిజన్‌లలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నామని రాష్ట్ర అటవీ దేవాదాయ పర్యావరణ శాఖ కొండ సురేఖ ఉద్ఘటించారు. శుక్రవారం వరంగల్ (తూర్పు)నియోజక వర్గ పరిధి లోని 19 డివిజన్ వివేకానంద కాలనీ లో 15 వ ఆర్థిక సంఘం నిధులు రూ.50 లక్షల అంచనా వ్యయం తో చేపట్టనున్న స్ట్రామ్ వాటర్ డ్రైన్ పనులతో పాటు 41 వ డివిజన్ లో ఎస్ డి ఎఫ్ నిధులు రూ.34 లక్షల అంచనా వ్యయం తో చేపట్ట నున్న అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన నిర్వహిం చారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ నేడు శంకుస్థాపన నిర్వహించిన పనులతో పాటు ఇంకా శంకుస్థాపన నిర్వహిం చాల్సిన పనులు చాలా ఉన్నాయని తాము అధికారంలోకి వచ్చిన తర్వాతనే మళ్లీ కొత్త రోడ్లు వేయడం జరుగుతుందని నియోజకవర్గంలో ఎక్కడ ఏ సమస్య ఉన్న మేయర్ జిల్లా కలెక్టర్ కమిషనర్‌లు వెంటనే స్పందించి సహకారం అం దిస్తున్నారని గతంలో ముఖ్యమంత్రి రూ.10 కోట్ల ఎస్ డి ఎఫ్ ఫండ్ అందించారని గుర్తు చేసిన మంత్రి మరో 5 కోట్ల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చారని వచ్చే నిధులను అభివృద్ధి పనుల కోసం వినియోగిస్థామని వెల్ఫేర్ ఆక్టివిటీస్ లో భాగంగా మహిళలకు రైతులకు వేర్వేరుగా అనేక రకాల అవకాశాలను ప్రభుత్వం కల్పిస్తుందని యువత కోసం రాజీవ్ యువ వికాసం అనే కొత్త పథకాన్ని తీసుకురావడం జరి గిందని సన్న బియ్యం పథకాన్ని కూడా తీసుకురావడం జరి గిందని అభివృద్ధి విద్య వైద్యం సంక్షేమాలను దృష్టిలో ఉం చుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి తెలంగాణను ముందుకు తీసుకువెళ్లడానికి కృషి చేస్తున్నారని ముఖ్యమంత్రితో పాటుగా క్యాబినెట్ మంత్రులుగా ఉన్న తాము స్థానికంగా ఉన్న నాయ కులు ప్రజాప్రతినిధులు కృషి చేస్తూ ప్రజలకు అనుకూలంగా పనులు జరిగే విధంగా సహకరిస్తున్నారని జూన్ 6వ తేదీన ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన ప్రొసీడింగ్స్ కూడా రాబోతున్నాయని అనంతరం ఆ కార్యక్రమాన్ని నిర్విరామ గా కొనసాగించడం జరుగుతుందని ఇళ్ళు లేని నిరుపేదలకు ఇండ్లు ఇవ్వడానికి ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలంగాణ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద బల్దియా ఇన్చార్జ్ ఎస్ఇ శ్రీనివాస్ తాసిల్దార్లు ఇక్బాల్ నాగేశ్వరరావు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విత్తన దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు



ఇల్లందు నీలగిరి వార్త ప్రతినిధి:
పట్టణంలోని స్థానిక విత్తన దుకాణాల్లో ఇల్లందు డిఎస్పి భాను చంద్ర, సీఐ బత్తుల సత్యనారాయణ, వ్యవసాయ అధికారులతో కలిసి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో భాగంగా ఇన్వాయిస్ బుక్స్, పీసీలు, బిల్ బుక్స్, స్టాక్ రిజిస్టర్లు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నకిలీ విత్తనాలు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. విత్తన షాపుల్లో లూజ్ విత్తనాలు విక్రయించరాదన్నారు. విత్తన కొనుగోలు సమయంలో రైతులు రసీదులు తీసుకొని భద్రపరచుకోవాలన్నారు. డీలర్లు బ్లాక్ బోర్డ్, స్టాక్ బోర్డులను ఏర్పాటు చేసుకోవాలని, రోజువారిగా విక్రయాలను రిజిస్టర్లలో నమోదు చేయాలన్నారు.

## వాహనాలు నడిపే మైనర్ బాలల తల్లిదండ్రులకు హెచ్చరిక

వరంగల్ సిటీ నీలగిరి వార్త.
శుక్రవారం వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో 05 మంది మైనర్ డ్రైవ్ చేసే వ్యక్తులను గుర్తించి వారిపై జువెనైల్ కోర్టులో చార్జిషీట్స్ ఫైల్ చేయగా అట్టి 05 మంది మైనర్ బాలురను గౌరవ జువెనైల్ మేజిస్ట్రేట్ గారు 01 రోజు బాలల అబ్జర్వేషన్ హెూమ్ కి పంపనైనది.ఇకపై వాహనాలు నడిపే మైనరర్లను పట్టుకొని ఛార్జ్ షీట్ ఫైల్ చేసి కోర్టు ముందు హాజరు పరచడం వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ చేయడం జరుగుతుందనీ అని తెలిపారు.

## అడిషనల్ డీసీపీగా భాధ్యతలు చేపట్టిన రాయల ప్రభాకర్ రావు



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
వరంగల్ పోలీస్ కమిషనరేట్ లా అండ్ ఆర్డర్ ట్రాఫిక్ విభాగం అదనపు డీసీపీ గా రాయల ప్రభాకర్ రావు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ను మర్యాద పూర్వకంగా కలుసుకొని మొక్కను అందజేశారు. ఆసిఫాబాద్ జిల్లా అడిషనల్ ఎస్పీ పనిచేస్తూ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు బదిలీ పై వచ్చిన ప్రభాకర్ రావు గతంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఏసీపీ గా పనిచేయడం తో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా లో వివిధ హెూదాల్లో సమర్ధవంతంగా పనిచేశారు.

## జాతీయ రహదారి వద్ద అండర్ పాస్ బ్రిడ్జి నిర్మించాలని నిరసన

నీలగిరి వార్త కోదాడ నియోజకవర్గం సీఆర్కే, సూర్యాపేట
జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి చొరవ చూపాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ డిమాండ్
కోదాడ నుండి చిలుకూరు మండలం రామాపురం గ్రామం వెళ్లే %చీఎ% 65 జాతీయ రహదారి వద్ద వెంటనే అండర్పాస్ బ్రిడ్జి నిర్మించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు రావాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ డిమాండ్ చేశారు ఈ మేరకు శుక్రవారం చిలుకూరు మండలంలోని పలు గ్రామాలకు చెందిన మాజీ ప్రజాప్రతినిధులు వివిధ రాజకీయ పార్టీల నాయకులతో కలిసి కోదాడలోని %చీఎ% 65 జాతీయ రహదారి వద్ద నిరసన తెలిపిన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లా డుతూ %చీఎ% 65 జాతీయ రహదారి నిర్మాణం జరిగిన నాటి నుంచి చిలుకూరు మండలంలోని రామాపురం పాత కొం డాపురం కొత్త కొండాపురం ఆర్లగూడెం పలు గ్రామాల ప్రజలు నిత్యం ఈ రోడ్డుపై ప్రయాణం చేస్తుండడంతో ఇక్కడ అం డర్పాస్ బ్రిడ్జి నిర్మించాలని పలుమార్లు ప్రజాప్రతిధులకు సం బంధిత అధికారులకు వేడుకున్న ఇక్కడ అండర్పాస్ నిర్మిం చకపోవడంతో అనేకమంది ప్రజలు ఇప్పటికే ప్రాణాలు కోల్పోగా నిత్యం ఈ రోడ్డుపై ప్రయాణం చేస్తున్న



గ్రామాల ప్రజలతోపాటు రామాపురం గ్రామంలో నిర్మించి ఉన్న ఇం జనీరింగ్ కళాశాల విద్యార్థులు చదువు కోసం పలు ప్రాంతాల నుంచి నిత్యం తమ ప్రాణాలను అరచేతుల్లో పెట్టుకొని ప్రయాణం సాగించవలసిన పరిస్థితి దాపరించింది కావున ఇట్టి అండర్పాస్ బ్రిడ్జి నిర్మాణం కోసం గౌరవ కోదాడ శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి గారు గౌరవ జిల్లా మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గార్లు మరియు రాష్ట్ర రోడ్డు భవన నిర్మాణంలో శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు వెంటనే స్పందించి కేంద్ర రోడ్డు



భవన నిర్మాణాల శాఖ మంత్రితో సంప్రదించి వెంటనే అండర్పాస్ బ్రిడ్జి నిర్మాణం కోసం కృషి చేయాలని లేకుంటే ప్రజాస్వామ్య పద్ధతిలో అం డర్పాస్ బ్రిడ్జి నిర్మాణం కోసం తమ సంఘం ఆధ్వర్యంలో ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని వెల్లడించారు ఈ కార్యక్రమం లో చిలుకూరు మండలంలోని రామాపురం గ్రామానికి చెందిన పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు పలు రాజకీయ పార్టీల ప్రతినిధులు మరియు గ్రామ ప్రజలు ఆయా గ్రామాల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## 14 పంటలకు కనీస మద్దతు ధర పెంచడంపై మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:
భారతీయ జనతా కిసాన్ మోర్చా కామారెడ్డి శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర శాఖ పిలుపు మేరకు 14 పంటలకు కనీస మద్దతు ధర పెంచి రైతుల మోముల్లో సంతోషాన్ని తెచ్చిన ప్రధాని మోదీ చిత్ర పటానికి కామారెడ్డి జిలా కేంద్రంలోనీ నిజాం సాగర్ చౌరస్తా లో పాలాభిషేకం చేయటం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు మాట్లాడుతూ రైతన్నల సంక్షేమం కోసం మన మోదీ చేస్తున్న మంచికై చేస్తున్న నరేంద్ర కి మద్దతుగా నేడు కిసాన్ మోర్చా నాయకులు పాలా భిషేకం చేయటం జరిగింది అని, అన్నదాతలకు అండదండగా నిలుస్తున్న నరేంద్ర మోదీ కి సదా, సర్వదా రుణపడి ఉంటామని అన్నారు. అన్నదాతకు మోదీ మద్దతు 14 ఖరీఫ్ పంటలకు ధర పెంపు చేసిందని, వరి మద్దతు ధర పెంపుతో క్వింటాకు రూ.2,369 అయిందని అన్నారు. ఒక వైపు కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం జిలుగులు, జనుము సబ్సిడీ విత్తనాలపై రెట్టింపు చేసి రైతులపై కక్ష సాధింపు చేస్తుందని అన్నారు.
అంతే కాకుండా ఎంఎస్పీకై రూ. 2.70 లక్షల కోట్ల కేటా యింపు హర్షణీయం అని అన్నారు. రైతులకు వడ్డీ రాయితీకై రూ. 15,642 కోట్ల నిధులు, పెట్టుబడిపై రైతులకు 50% లాభం ఉండేలా నిర్ణయం మోది ప్రభుత్వం రైతుల పట్ల చిత్తశుద్ధి తెలియజేస్తుందని అన్నారు.గతేడాదితో పోలిస్తే ఎంఎస్పీ పెరిగిన పంటలు వరి సాధారణ, గ్రేడ్-ఏ కి క్వింటాలు రూ.69 పెంపు, జొన్నలు క్వింటా రూ. 328 పెంపు, సజ్జలు క్వింటా రూ.150



పెంపు, రాగులు క్వింటా రూ.596 పెంపు, మొక్క జొన్న క్వింటా రూ.175 పెంపు, కందిపప్పు క్వింటా రూ.450 పెంపు, పెసర్లు క్వింటా రూ.86పెంపు, మినుములు క్వింటా రూ.400 పెంపు, వేరుసెనగ క్వింటా రూ.480 పెంపు, పొద్దుతిరుగు క్వింటా రూ.441 పెంపు, సోయాబీన్ క్వింటా రూ.436 పెంపు, కుసుములు క్వింటా రూ.579 పెంపు, ఒలిసెలు క్వింటా రూ.820 పెంపు పత్తి క్వింటా రూ.589 పెంపు జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిలా అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ రావు, కిసాన్ మోర్చా నాయకులు గంగారెడ్డి, ఆనందరావు, లింగారావు, రాజు, జైపాల్ రెడ్డి, నరసింహ రెడ్డి, వీరేశం, రైతులు పాల్గొన్నారు.